TIMES OF VARTHA (06-01-2025)MADKA_times of varha main (13-2).qxd 1/7/2025 6:10 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

తెలంగాణ మంగళవారం, 07 - జనవరి - 2025 సంపుటి : 16 సంచిక : 155 పేజీలు 09 వెల : 6/-


## హెచ్ఎంపీవీ కలకలం



- భారత్‌లో ఐదు కేసులు గుర్తింపు
- బెంగళూరు,చెన్నైలో ఇద్దరు చొప్పున.. అహ్మదాబాద్‌లో ఒకరికి నిర్ధారణ
- ఎలాంటి అంతర్జాతీయ ప్రయాణాలూ లేకుండానే సోకిన వైరస్
- భయపడాల్సిన అవసరం లేదు
- ఇది సాధారణ శ్వాసకోశ వైరస్‌ల లాంటిదే : కేంద్ర ఆరోగ్య శాఖ స్పష్టీకరణ

న్యూఢిల్లీ : భారత్‌లో హ్యూమన్ మెటా న్యూమో వైరస్ (హెచ్ఎంపీవీ) కేసులు నమోదు కావటం ఆందోళన కలిగిస్తున్నది. సోమవారం ఒక్కరోజే దేశంలో ఐదు కేసులు నిర్ధారణ అయ్యాయి. కర్నాటకలోని బెంగళూరులో రెండు, గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఒకటి, తమిళనాడులోని చెన్నైలో రెండు కేసులు నమోదు అయ్యాయి. తొలుత బెంగళూరులోని ఒక ఆస్పత్రిలో ఇద్దరు చిన్నారులలో ఈ వైరస్‌ను గుర్తించారు. వీరిలో ఒకరు 3 నెలలు, ఇంకొకరు 8 నెలల వయసున్న చిన్నారులే కావటం గమనార్హం. దీనిని ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్(ఐసీఎంఆర్) ధ్రువీకరించింది. కేంద్ర ఆరోగ్య శాఖ వెల్లడించింది. అయితే, ఈ ఇద్దరి చిన్నారులకు గతంలో ఎలాంటి అంతర్జాతీయ ప్రయాణాలు చేసిన సందర్భాలూ లేవు. అయినప్పటికీ, వారిలో ఈ వైరస్ గుర్తించబడటం ఆందోళనను కలిగిస్తున్నది. వారిద్దరికీ బెంగళూరులోని బాప్టిస్టు ఆస్పత్రిలోనే చికిత్స అందించగా.. వారిలో ఒకరు ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయినట్టు సమాచారం. మరొకరు కోలుకుంటున్నారని తెలిసింది. ఇక బెంగళూరులో కేసుల నిర్ధారణ తర్వాత గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో మరొక కేసు నమోదైంది. రెండు నెలలున్న శిశువుకు హెచ్ఎంపీవీ పాజిటివ్‌గా తేలింది. ఆ చిన్నారిని చంద్‌ఖేడా ప్రాంతంలోని ఒక ప్రయివేటు ఆస్పత్రిలో చేర్పించి.. చికిత్స అందించారు. గత డిసెంబర్ 26న దీనిని గుర్తించినప్పటికీ.. ఈ విషయాన్ని సదరు ప్రయివేటు ఆస్పత్రి ఆలస్యంగా తెలియజేసిందని అధికారులు

మిగతా 8లో..

# తెలంగాణ అభివృద్ధికి తోడ్పాటునందించండి..

## చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను వర్చువల్‌గా ప్రారంభించిన మోదీ

- బందర్-హైదరాబాద్ గ్రీన్‌ఫీల్డ్‌హైవే, ప్రత్యేక రైల్వే లైన్,
- రీజినల్ రింగ్ రైల్, మెట్రో రెండోదశ మంజూరు చేయండి
- వికారాబాద్-కృష్ణా రైల్వే లైన్ ఏర్పాటుకు అవకాశమివ్వండి
- ప్రధాని నరేంద్రమోదీకి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి
- త్వరలో వందేభారత్ స్లీపర్ రైళ్లు: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి
- అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వ సహకారం కొనసాగాలి: బండి





టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

"మనదేశం ఐదు ట్రిలియన్ డాలర్ల ఆర్థికాభివృద్ధి సాధించాలన్న మీ లక్ష్యంలో భాగస్వామి అయ్యేందుకు తెలంగాణ సిద్ధంగా ఉంది. ఇందుకోసం తెలంగాణ అభివృద్ధికి సంపూర్ణంగా సహకరించండి" అని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి.. ప్రధాని నరేంద్రమోదీతో అన్నారు. ఏపీలోని బందర్ పోర్టు నుంచి హైదరాబాద్ వరకు ప్రత్యేక రైల్వేలైను, ప్రత్యేక గ్రీన్‌ఫీల్డ్ హైవే అత్యంత కీలకమని, ఈ రెండింటినీ మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. రీజినల్ రింగ్‌రోడ్డుతో పాటు రీజినల్ రింగ్ రైల్‌కు సహకరించాలన్నారు. హైదరాబాద్ మెట్రో రెండో దశకు సంబంధించి కేంద్రానికి ఇప్పటికే ప్రతిపాదనలు పంపించామని, ఈ ప్రాజెక్టుకు సంపూర్ణ సహకారం కావాలని అన్నారు. సోమవారం చర్లపల్లి రైల్వే టెర్మినల్ ప్రారంభోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సీఎం రేవంత్ వర్చువల్‌గా పాల్గొన్నారు. ఎప్పటినుంచో పెండింగ్‌లో ఉన్న చర్లపల్లి టెర్మినల్‌ను పూర్తిచేసి ప్రారంభించినందుకు రాష్ట్ర ప్రజల తరఫున ప్రధానికి ధన్యవాదాలు తెలిపారు. "తెలంగాణలో పోర్టు లేదు. ఏపీలోని బందరు పోర్టు మాకు దగ్గర్లో ఉంది. అక్కడి నుంచి హైదరాబాద్‌కు ప్రత్యేక గ్రీన్‌ఫీల్డ్ హైవేతోపాటు ప్రత్యేక రైల్వేలైన్ అందుబాటులోకి వస్తే రవాణా సులభతరమవుతుంది. ఇక్కడ డ్రైపోర్టు కూడా ఏర్పాటు చేస్తే పారిశ్రామిక పార్కుల అభివృద్ధికి దోహదపడుతుంది. హైదరాబాద్ నుంచే 35 శాతం బల్క్ డ్రగ్స్ ఉత్పత్తి జరుగుతోంది. దీంతోపాటు ఎలక్ట్రిక్ వాహనాల తయారీకి కూడా తెలంగాణలో పుష్కలంగా అవకాశాలున్నాయి. ఇక్కడ పెట్టుబడులు పెట్టేందుకు దక్షిణ కొరియా కంపెనీలు సిద్ధంగా ఉన్నాయి. సెమీ కండక్టర్ యూనిట్‌ను మంజూరు చేయండి. మరోవైపు 370 కిలోమీటర్ల రీజినల్ రింగ్ రోడ్డు లో భాగంగా 170 కిలోమీటర్లకు సంబంధించి టెండర్లు పిలిచారు. దీంతోపాటు రీజినల్ రింగ్ రైల్ కూడా అవసరం. రెండోదశ మెట్రో ప్రతిపాదనలు కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్నాయు. వికారాబాద్-కృష్ణా రైల్వేలైన్‌నూ మంజూరు చేయండి" అని రేవంత్‌రెడ్డి.. ప్రధాని మోదీని కోరారు. దేశ ఆర్థిక ప్రగతికి రైల్వేల అభివృద్ధి కీలకమని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. రాష్ట్రంలో మారుమూల ప్రాంతాలకు సైతం రైలు సౌకర్యం అందుబాటులోకి వస్తుండడం

మిగతా 8లో..

# ఎంఐఎంతో కలిసి ముందుకు సాగుతాం

- అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది.. ఉస్మానియా ఆస్పత్రికి త్వరలో శంకుస్థాపన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- ఆరాంఘర్ చౌరస్తా ఫ్లై ఓవర్ ప్రారంభం.. డాక్టర్ మన్మోహన్ సింగ్ ఫ్లైఓవర్ బ్రిడ్జిగా పేరు



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత హైదరాబాద్ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతూ అనతి కాలంలోనే ఫ్లైఓవర్‌ను పూర్తి చేసిందన్నారు. జూపార్క్ నుంచి ఆరాంఘర్ వరకు ఆరు వరుసల్లో నిర్మించిన ఫ్లై ఓవర్ బ్రిడ్జిని సోమవారం సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. సుమారు 800 కోట్లతో 4 కిలోమీటర్ల మేర నిర్మించిన ఈ ఫ్లైఓవర్ పీవీ ఎక్స్‌ప్రెస్ ఫ్లైఓవర్ తర్వాత రాష్ట్రంలోనే రెండో అతిపెద్దదిగా నిలిచింది. దీనికి మాజీ ప్రధాని, మన్మోహన్ సింగ్ పేరు పెట్టాలని నిర్ణయించినట్టు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాత నగరమే అసలైన హైదరాబాద్ నగరం అని, నిజాం కాలంలోనే హైదరాబాద్ పేరు ప్రతిష్టలు పొందిందని అన్నారు. కాంగ్రెస్ హయాంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో పీవీ నరసింహారావు ఫ్లైఓవర్ ఎక్స్‌ప్రెస్ హైవే బ్రిడ్జి నిర్మించారని, ఆ తర్వాత అతిపెద్ద ఫ్లైఓవర్ జూపార్క్ నుంచి ఆరాంఘర్‌దేనని చెప్పారు. ఉస్మానియా ఆస్పత్రిని త్వరలోనే గోషామహల్‌లో నిర్మించేందుకు శంకుస్థాపన చేస్తామన్నారు. అభివృద్ధి, రోడ్ల విస్తీర్ణం, మూసీ నదిలోకి గోదావరి జలాలను తీసుకురావడం, మెట్రో రైలు, నిరుద్యోగులకు ఉద్యోగ కల్పనతో ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. జూపార్క్ నుంచి మీరాలం ఫిల్టర్ వరకు కేబుల్ బ్రిడ్జిని నిర్మించి అత్యంత ఆకర్షణీయమైన పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తామన్నారు. రీజినల్ రింగ్ రోడ్ పనులు పూర్తయితే తెలంగాణ మరింతగా అభివృద్ధి చెందుతుందన్నారు. హైదరాబాద్ అభివృద్ధి కోసం అందరితో కలిసి పని చేసేందుకు సిద్ధంగా ఉన్నామని, నగర అభివృద్ధికి ఎంఐఎంతో కలిసి ముందుకు సాగుతామని చెప్పారు. ఎన్నికల సమయంలోనే రాజకీయాలు అని, ఆ తర్వాత అభివృద్ధికి అందరితో కలిసి పని చేస్తామని అన్నారు. తెలంగాణలో చేయాల్సిన అభివృద్ధి పై తమ వాటా తమకు కావాలంటూ కేంద్రానికి వినతి పత్రాలు ఇచ్చామన్నారు. ఈనెల 11న ఎంఐఎం ఎంపీ, ఎమ్మెల్యేలు ఇతర ప్రభుత్వ అధికారులతో కలిసి సెక్రెటేరియట్‌లో అభివృద్ధిపై సమీక్ష నిర్వహిస్తామన్నారు. ఎమ్మెల్యే అక్బరుద్దీన్‌తో 35 ఏండ్ల సాన్నిహిత్యం ఉందన్నారు. మూసీ నదిలో కబ్జాలు అన్నింటినీ తొలగించి మరింతగా అభివృద్ధి చేస్తామన్నారు. ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. పాత నగరమే మహానగరం అని ఇది మన అందరిదన్నారు. మలక్‌పేటలో ఐటీ టవర్ మార్కెట్ నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామన్నారు. పాతబస్తీలో కూడా ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీని అభివృద్ధి చేసి ఉద్యోగ కల్పనకు కృషి చేస్తామన్నారు. నగరంలో ఎన్నో ఫ్లైఓవర్ బ్రిడ్జీలు ఉన్నా గత ప్రభుత్వం నిధులు ఇవ్వకపోవడంతో అభివృద్ధి జరగలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వీటికి నిధులిచ్చి అభివద్ధి చేసిందన్నారు. సిక్స్ లైన్ అభివృద్ధి పనులు పూర్తి అయితే తెలంగాణ మరింతగా అభివృద్ధి చెందుతుందని, దేశవ్యాప్తంగా పేరు ప్రఖ్యాతలు వస్తాయని చెప్పారు. హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ మాట్లాడుతూ.. మీరాలం ట్యాంక్ అభివృద్ధిని చేపట్టాలని కోరారు. నల్లగొండ ఎక్స్ రోడ్ చౌరస్తాలో స్టీల్ బ్రిడ్జి పనులు పూర్తి చేయాలన్నారు. నియోజకవర్గాల వారీగా డ్రయినేజీ, మంచినీటి, రోడ్ల విస్తీర్ణంతోపాటు ఇతర అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసి పూర్తి చేయాలన్నారు. జూబ్లీ బస్టాండ్ నుంచి ఫలక్‌నుమా వరకు రైలును వినియోగంలోనికి తీసుకురావాలన్నారు. మీరాలంమండి నుంచి

మిగతా 9లో..



# రాష్ట్రంలో ఎనుముల రాజ్యాంగం!

- ఏ హెూదా ఉందని తిరుపతిరెడ్డికి కాన్వాయ్?
- అక్రమ కేసులకు భయపడను...ప్రశ్నిస్తూనే ఉంటా: కేటీఆర్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

అన్యాయాన్ని నిలదీసినా.. హామీలు అమలు చేయడం లేదని ప్రశ్నించినా.. అక్రమ కేసుల్లో ఇరికించి ఇబ్బంది పెట్టే కుట్ర జరుగుతోందని, రాష్ట్రంలో ఎనుముల రాజ్యాంగం నడుస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ఒక వైపు తనను ప్రశ్నిస్తున్న వారిని ఇబ్బందులకు గురి చేస్తున్న ఎనుముల రేవంత్‌రెడ్డి.. తన కుటుంబం ద్వారా రాజ్యాంగ వ్యతిరేక పనులకు దిగుతున్నారని సోమవారం 'ఎక్స్' వేదికగా విమర్శించారు. స్థానిక ఎమెల్యేకు బదులుగా అధికారిక కార్యక్రమాల్లో పాల్గొనడానికి తిరుపతిరెడ్డి ఎవరు? ఏ హెూదా ఉందని ఆయనకు రెండు కాన్వాయ్‌లు, గన్‌మెన్‌ను ఏర్పాటు చేశారు? కల్యాణలక్ష్మి చెక్కులను ఏ అధికారంతో పంపిణీ చేస్తున్నారు? అని ప్రశ్నించారు. వార్డు సభ్యుడిగా కూడా గెలవని వ్యక్తికి సీఎం స్థాయి అధికారాలు కల్పించడం.. ఎనుముల పాలనలోనే సాధ్యమని విమర్శించారు. కొడంగల్‌లో ప్రొటోకాల్‌తో సంబంధం లేకుండా విచ్చలవిడిగా అధికార దుర్వినియోగం జరుగుతోందని మండిపడ్డారు. భారత రాజ్యాంగం పట్టుకుని తిరిగే రాహుల్‌గాంధీకి రాష్ట్రంలో ఏం జరుగుతుందో తెలియదా? అని నిలదీశారు.

మిగతా 9లో..

## రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు




టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ కల్చరల్

జాతీయ భద్రత మాసోత్సవాల సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుండారంలో విద్యార్థిని విద్యార్థులకు రోడ్డు భద్రత, ప్రమాదాల నివారణకు సంబంధించి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బి. కిరణ్ కుమార్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు భవిష్యత్తులో ట్రాఫిక్ నిబంధనలను పాటించి వ్యక్తిగతంగా వారి ప్రాణాలను కాపాడుకుంటూ కుటుంబానికి దేశానికి బలం చేకూర్చాలని తెలిపారు. వాహనదారులందరూ హెల్మెట్ ను తప్పకుండా ధరించాలని తద్వారా ప్రమాదాల నివారణను చేపట్టి ప్రాణ నష్టాన్ని అరికట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. అమర్నాథ్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# సిఎస్ఐ సీనియర్ సిటిజన్‌లకు ఉచిత దంత వైద్య శిబిరం

### దంత వైద్య పరీక్షలు నిర్వహించిన డాక్టర్ శీను నాయక్

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ



నిజామాబాద్ నగరంలోని స్థానిక సిఎస్ఐ సీనియర్ సిటిజనులకు ఉచిత దంత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. నిజామాబాద్ ప్రముఖ ధంత వైద్య నిపుణుడు డాక్టర్ శీను నాయక్ శీను నాయక్ డేంటల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిజామాబాద్ సీనియర్ సిటిజన్ల అసోసియేషన్ కార్యాలయంలో ఈ ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో దంత సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న సుమారు 160 మంది పేషెంట్స్ కు వైద్య సేవలు అందించడంతో పాటు ఉచిత మందులు పంపిణీ చేశారు. అసోసియేషన్ సభ్యులు, తమ కుటుంబాలకు సభ్యులు అందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నట్లు ఆనందాన్ని వ్యక్తం చేసినారు. పేషెంట్స్ వైద్య పరీక్షలతో పాటు దంత సంరక్షణ పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల పై అవగాహన కల్పించారు. డాక్టర్ శీను నాయక్ బృందానికి అధ్యక్షులు సిగిడి చార్లెస్, కార్యదర్శి పి.ఐ. అనంతరావు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సి.యస్.ఐ చర్చ్ ప్రెస్బిరేటర్ ఇంచార్జ్ రేవరెండ్ సిహెచ్ జార్జ్, రెవరెండ్ ప్రకాష్ ప్రార్థన అనంతరం క్యాంపు ప్రారంభించారు. సీనియర్ సిటిజన్ల సందేహాలను డాక్టర్ శీను నాయక్ నివృత్తి చేసినారు. మెదక్ డయసిస్ రిజిస్ట్రార్ వి. ఎస్. నవీన్ శైలేందర్, సమన్వయ కర్త రాకేష్ చంద్ర, కోశాది కారి మున్నా ప్రసాద్ ఉపాధ్యక్షులు జ్ఞాన్ సుదీర్, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా మదు సూదన్, పీటర్ డేవిడ్ బర్నబాస్ పాల్గొన్నారు. డాక్టర్ శీను నాయక్ తన అమూల్య మైన సేవలను అందించారు. వారికి సంఘం సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు సింగిడి చార్లెస్, ప్రధాన కార్యదర్శి పి. ఐ. అనంతరావు, కట్ట మున్న ప్రసాద్ రావు, సుధీర్, పీటర్ రాకేష్, సి.యస్.ఐ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ నిజామాబాద్ సభ్యులు పాల్గొన్నారు.

# సివిల్ సప్లై సమ్మాలీల కలెక్టరేట్ ముట్టడి

### జిల్లా ప్రధాన కార్యదర్శి హెూమయ ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతి

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ




సివిల్ సప్లై కార్పొరేషన్ హమాలీల 6వ రోజు సమ్మెలో భాగంగా రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నిజామాబాద్ గిరిరాజ్ కళాశాల ప్రదర్శన నిర్వహించి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఆరు రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని కార్మికులకు భయభ్రాంతులకు గురిచేస్తూ ఎమ్మెల్యేస్ పాయింట్ల దగ్గర పోలీసులు పెట్టి బియ్యం సరఫరా చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆ ప్రయత్నాన్ని ఉపసంహరించుకోవాలన్నారు. కమిషనర్, ప్రిన్సిపల్ సెక్రటరీ ఒకరి అయినప్పటికీ పెరిగిన రేట్ల జీవో ఇచ్చే అధికారం ఆయనకే ఉన్నప్పటికీ రేట్లు వేతనాలను నాలుగు నెలల క్రితం పెంచడానికి అంగీకరించి జీవో ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్న సివిల్ సప్లైస్ కార్పొరేషన్ మినిస్టర్ ఉత్తం కుమార్ రెడ్డి స్పందించకపోవడం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించకపోవడం బాధాకరమన్నారు. కార్మికులవేతనాలకి ప్రభుత్వ బడ్జెట్ కు సంబంధం లేకున్నా ప్రభుత్వం జీవో ఇవ్వకుండా సంక్రాంతికి ప్రజల్ని పస్తులుంచే ప్రయత్నం చేస్తున్నట్టుగా భావిస్తున్నామన్నారు. ఇప్పటికైనా వెంటనే జీవోను విడుదల చేసి సమ్మెను విరమింపజేయాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించి కమిషనర్ తో చర్చించమని కోరడమైనది అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి హనుమాన్లు, సివిల్ సప్లై యూనియన్ జిల్లా కార్యదర్శి దేవేందర్, బాజన్న, బాబర్, మౌలానా, హైమద్, రాజశేఖర్, వెంకటేష్, ఫారూఖ్, జిల్లా నలుమూలల నుంచి కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజావాణికి 122 ఫిర్యాదులు



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ కలెక్టరేట్

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 122 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ అంకిత్, డీఆర్డీఓ సాయాగౌడ్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, మెప్మా పీ.డీ రాజేందర్, ఇంచార్జ్ డీపీఓ శ్రీనివాస్, బోధన్ ఏసీపీ శ్రీనివాస్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కోనోకార్పస్ చెట్లను తొలగించాలి



### సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) డిమాండ్

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ



మానవాళికి, ప్రకృతికి ప్రమాదకరమైన కోనో కార్పస్ చెట్లను తొలగించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) పార్టీ నగర కమిటీ ఆధ్వర్యంలో ప్రజావాణిలో కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పార్టీ నగర కార్యదర్శి ఎం. సుధాకర్ మాట్లాడుతూ కోనో కార్పస్ చెట్లు మానవాళికి, ప్రకృతికి తీవ్ర నష్టకరమని అన్నారు. ఈ చెట్లు భూగర్భ జలాలను విస్తృతంగా పీల్చుకుంటూ, ఇతర చెట్లను పెరగనియ్యవన్నారు. ఈ చెట్ల పుప్పొడి పీలిస్తే శ్వాసకోశ వ్యాధులు వస్తాయన్నారు. ఈ చెట్లపై పక్షులు కూడా వాలవంటే ఇవి ఎంత ప్రమాదకరమో అర్థం చేసుకోవాలన్నారు. కోనో కార్పస్ చెట్లు ప్రమాదకరమైనవని శాస్త్రవేత్తలు సైతం తేల్చారన్నారు. అందువల్లే ఈ చెట్లను ప్రపంచ దేశాలు నిషేధించాయని, మనదేశంలోని వివిధ రాష్ట్రాల్లోనూ నిషేధించారన్నారు. ఈ చెట్ల వల్ల ఇప్పటికే చాలామంది తీవ్ర శ్వాసకోశ వ్యాధులతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. మరింత మంది అనారోగ్యాల బారిన పడకుండా, ప్రకృతి సమతుల్యం కోసం ఈ చెట్లను వెంటనే తొలగించాలన్నారు. సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ కోనో కార్పస్ చెట్లను నగరంలో వీలైనంత తొందరగా తొలగించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో పీ.డీ.ఎస్.యు జిల్లా ప్రధాన కార్యదర్శి కర్క గణేష్, పౌరహక్కుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కొంగర శ్రీనివాసరావు, పీవైఎల్ జిల్లా ఉపాధ్యక్షుడు సాయిబాబా, న్యాయవాది రాహుల్ పాల్గొన్నారు.

## ఈవీఎం గోడౌన్ ను సందర్శించిన కలెక్టర్



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ కలెక్టరేట్

జిల్లా కేంద్రంలోని వినాయకనగర్ లో గల ఈవీఎం గోడౌన్ ను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సోమవారం సందర్శించారు. సాధారణ పరిశీలన ప్రక్రియలో భాగంగా క్షేత్రస్థాయి సందర్శన జరిపారు. ఈవీఎం గోడౌన్ కు వేసిన సీళ్లను పరిశీలించి, సీ.సీ టీ.వీలో బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వివి ప్యాట్లు, ఇతర ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన తీరును తనిఖీ చేశారు. ఈవీఎం గోడౌన్ వద్ద పోలీసు బందోబస్తు తీరును పరిశీలించారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల భద్రత విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు పవన్, సాత్విక్, అగ్నిమాపక శాఖ అధికారి పి. నర్సింగ్ రావు తదితరులు ఉన్నారు.

## రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటున్నాం

### అది గమనించిన ప్రతిపక్షాలు గగ్గోలు పెడుతున్నాయి

### మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటున్నామని, అది గమనించని ప్రతిపక్షాలు గగ్గోలు పెడుతున్నాయని మాజీమంత్రి, బోధన్ ఎమ్మెల్యే ప్రొద్దుటూరు సుదర్శన్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి, బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు అనుకూలంగా ప్రభుత్వ తీరును ఓర్వలేకనే బిజెపి, టిఆర్ఎస్ నాయకుల అసత్య ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. సాగుచేసే ప్రతి ఎకరాకు సంవత్సరానికి 12000 రూపాయలు, భూమిలేని నిరుపేదలకు సంవతానికి 12000 రూపాయలు, సన్నవడ్లు పండించే ప్రతి రైతుకు రెండు పంటలలో ప్రతి క్వింటాలుకు రైతు బోనస్, నిరుపేదలందరికీ రేషన్ కార్డులు, ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ కార్యక్రమం ఈ నెల 26 నుంచి అందిస్తామని చెప్పిన రాష్ట్ర ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా ఉనికికి ప్రమాదమని తెలిసే బిజెపి టిఆర్ఎస్ నాయకుల గగ్గోలు పెడుతున్నాయన్నారు. ఇదిలా అరెస్టు భయంతో ఆగమాగం మాట్లాడుతున్న కేటీఆర్ గత ప్రభుత్వ తప్పిదాల వల్లే ఆర్థిక పరిస్థితి దిగజారిందన్నారు. ఒక్కొక వ్యవస్థను సవరించుకుంటూ ముందుకు వెళ్తున్న రేవంత్ రెడ్డి రైతులకు అన్ని విధాలుగా ఆదుకుంటాం, అండగా ఉంటాం అని భరోసా ఇచ్చారు. అదేవిధంగా ఆరు గ్యారంటీల సంక్షేమాన్ని అందరికీ అందిస్తామన్నారు. రేవంత్ రెడ్డి పరిపాలనలో ప్రజల్లో ఆనందోత్సవాల్లో స్థానిక సంస్థలో నిరుగారిపోతమని ప్రతిపక్షాల అసత్య ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తహర్ బిన్ హాందాన్, నూడ చైర్మన్ కేశ వేణు, గ్రంథాలయ చైర్మన్ అంతరెడ్డి రాజారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ గంగారెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు రత్నాకర్, రాష్ట్ర ప్రచార కమిటీ మెంబర్ జవీద్ అక్రమ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు విపుల్ గౌడ్, జిల్లా అధ్యక్షుడు వేణు రాజ్, సేవాదళ్ సంతోష్, బొబ్బిలి రామకృష్ణ, ఈసా, అబ్దుల్ ఏజాజ్, అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

## పుణ్య క్షేత్రాలకు వెళ్ళే ప్రధాన రోడ్ల పైనే చెత్త..దుర్గంధంతో..



టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి / రెంజల్

బోధన్ నియోజకవర్గంలో గ్రామాల్లో రోడ్లను డంపింగ్ యార్డ్ ల్లా మార్చేస్తున్నారని పలు గ్రామాల గ్రామస్తులు వాపోతున్నారు. గతంలో నవీపేట్ మండల కేంద్రం శివారులో నవీపేట్ – బాసర్ ప్రధాన రహదారిపై చెత్త చెదారాన్ని వేయడంతో రోడ్డుపై దుర్గంధం వెదజల్లుతూ ఉండగా,రెంజల్ మండలం కందకుర్తి వద్ద ప్రధాన రహదారి పక్కన చెత్త, చెదారం, మాంసపు వ్యర్థాలు వేయడంతో గ్రామస్తులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.కందకుర్తి త్రివేణి సంగమానికి వెళ్లే భక్తులకు మొదట చేత్తే స్వాగతం పలుకుతుంది. పంచాయతీ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## గొర్రెపాటి మాధవరావుకు నివాళులర్పించిన ప్రగతిశీల మహిళా సంఘం

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ




హక్కుల యోధుడు, ప్రముఖ న్యాయవాది గొర్రెపాటి మాధవరావుకు ప్రగతిశీల మహిళా సంఘం ఆధ్వర్యంలో ఎల్లమ్మ గుట్టలో చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు ఆకుల అరుణ మాట్లాడుతూ గొర్రెపాటి మాధవరావు ప్రజల హక్కుల కోసం న్యాయ సామాజిక వ్యవస్థలో పోరాటం చేశారని, బలహీనుల హక్కులను అణచివేస్తున్నప్పుడు రాజ్య హింస పెరుగుతున్నప్పుడు బాధితుల గొంతుకై నిలిచాడని, మాధవ మరణం హక్కుల ఉద్యమానికి తీరని లోటు అన్నారు. ఈనెల 11న జరిగే గొర్రెపాటి మాధవరావు సంస్మరణ సభ ను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సుప్రియ, మహిళా సంఘం నాయకులు అరుణ రేఖ, స్వప్న, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి..

టైమ్స్ ఆఫ్ వార్త – మాక్లూర్

చికిత్స పొందుతూ వ్యక్తి మృతిచెందిన ఘటన వెలుగు చూసింది.మాక్లూర్ ఎస్ ఐ రాజశేఖర్ తెలిపినప్రకారం వివరాలు ఇలాఉన్నాయి.మాక్లూర్ మండల దాస్ నగర్ కు చెందిన సంపంగి సాయిలు అనే వ్యక్తి మక్కల ప్రవీణ్ తో కలిసి ద్విచక్రవాహనం నందిపేట్ గ్రామానికి కూలిపని పనికి వెల్లి తిరిగి వస్తుండగా, దుర్గానగర్(గాంధీనగర్) వద్ద ఎదురుగావస్తున్న మాదాపూర్ గ్రామానికి చెందిన విజయ్ తన ద్విచక్రవాహనంతో ఢీకొట్టాడు. దీనితో సంపంగి సాయిలుకు తీవ్రగాయాలయ్యాయి.వెంటనే 108 అంబులెన్సిలో నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్సపొందుతూ అక్కడే మరణించాడు. మృతిని భార్య సంపంగి లత పిర్యాదు మేరకు కృడు నమోఫు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని మాక్లూర్ ఎస్ ఐ రాజశేఖర్ తెలిపారు.

TIMES OF VARTHA (06-01-2025)MADKA_times of varha main (13-2).qxd 1/7/2025 6:10 AM Page 3



# సమస్త జీవకోటిలో అందరికీ ఆరోగ్యమే ప్రధానం





**శ్రీశ్రీశ్రీ పరమహంస పరివ్రాజిక శ్రీ బాలయోగి రాములు మహారాజ్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

భూమిపై జీవిస్తున్న ప్రతి జీవకోటికి ఆరోగ్యమే ప్రధానం అని శ్రీశ్రీశ్రీ పరమహంస పరివ్రాజిక శ్రీ బాలయోగి రాములు మహారాజ్ అన్నారు. నందిపేట్ లో గల పలుగుట్ట ప్రాంగణంలో శ్రీ కేదారేశ్వర ఆశ్రమం ట్రస్ట్ లో రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్, కృష్ణ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ హైదరాబాద్, శ్రీ కేదారేశ్వర ఆశ్రమం ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో మహిళలందరికీ ఉచిత బ్రెస్ట్ క్యాన్సర్ నిర్ధారణ శిబిరం ఏర్పాటు చేసినట్లు రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ అధ్యక్షుడు బీరెల్లి విజయరావు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీ కేదారేశ్వర ఆశ్రమం వ్యవస్థాపకులు శ్రీశ్రీశ్రీ పరమహంస పరివ్రాజిక శ్రీ బాలయోగి రాములు మహారాజు హాజరై జనాలను ఉద్దేశించి మాట్లాడుతూ నేటి దయనాందిన జీవనంలో సమస్త జీవకోటిలో ఆరోగ్యం చాలా ప్రాముఖ్యమైనదని, ప్రతి ఒక్కరూ తమ తమ ఆరోగ్యాలను కాపాడుకుంటూ జీవన మనుగడ కొనసాగించాలని కోరారు. ఇలాంటి ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్న రోటరీ క్లబ్ సభ్యులకు అభినందనలు తెలిపారు. తదనంతరం బెంగళూరు నుంచి విచ్చేసిన మెడికల్ బృందం పర్యవేక్షణలో రొమ్ము క్యాన్సర్ నిర్ధారణ శిబిరంలో మహిళలకు ఉచితంగా టెస్టులు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నందిపేట్ మండలంలోని పరిసర ప్రాంతాలలో ఉన్న గ్రామంలోని మహిళలందరూ కూడా సద్వినియోగం చేసుకున్నారు. ఈ కార్యక్రమం మంగళవారం 7వ జనవరి కూడా ఈ అవకాశంఎవరైనా చేయించుకునే వారు ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట మధ్య ప్రాంతంలో వచ్చి చేయించు కోగలరని క్లబ్ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి ఆర్. గంగారెడ్డి, కార్య నిర్వహణ అధికారి డాక్టర్ నవీన్ మాలు, బిరెల్లి నర్సింగ్ రావు, కిమ్స్ పి ఆర్ ఓ కరుణా కర్,వైద్య సిబ్బంది,ఆశ్రమ సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి రాష్ట్ర కార్యదర్శి జైపాల్ రెడ్డి హాజరై మాట్లాడుతూ పర్మినెంట్ మున్సిపల్ కార్మికులకు ఇచ్చే రెండు సంవత్సరాల సరెండర్ లీవ్ మరియు డి ఎ బకాయలు, బట్టలు చెప్పులు సబ్బులు నూనె బట్టల స్టిచ్చింగ్ చార్జీలు ఇవ్వాలని, ఎన్ ఎం ఆర్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, ఔట్సోర్సింగ్కర్మికులకు కనీస వేతనం రూ.26000లు ఇవ్వాలని, పర్మినెంట్ కార్మికుల వలె అందరికీ సబ్బులు, నూనెలు, చెప్పులు, బట్టలు ఇవ్వాలని, ఔట్సోర్సింగ్ కార్మికులకు ప్రతి నెల ఐదో తారీకు వరకు వేతనాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా యూనియన్ ప్రధాన కార్యదర్శి పి. నర్సింగరావు మాట్లాడుతూ కార్మికులకు పని భారం తగ్గించాలని, హాజరు పాయింట్ల వద్ద ఫోటో సిస్టం తీసివేయాలని అధికారుల వేధింపులు మానుకోవాలని ఆయన అన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కే. నర్సయ్య, ఎస్. రాజు, చిన్ను బాయ్, వడ్డెమ్మ, రాజేందర్ తదితర కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## డెకథ్లాన్ బాస్కెట్బాల్ టోర్నమెంట్ లో స్ఫూర్తి అకాడమీ క్రీడాకారుల ప్రతిభ




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

హైదరాబాదులోని కొంపల్లి లో గల డెకథ్లాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన బాస్కెట్బాల్ టోర్నమెంట్లో నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన స్ఫూర్తి బాస్కెట్బాల్ అకాడమీ క్రీడాకారులు ప్రతిభను చాటారు. ఇందులో భాగంగా నిర్వహించిన టోర్నమెంట్లో అండర్ 12 విభాగంలో రన్నర్ అప్ ట్రోఫీని సాధించగా అండర్ 14 విభాగంలో మూడవ స్థానాన్ని దక్కించుకున్నారు. ఈ జట్టుకు స్ఫూర్తి బాస్కెట్బాల్ అకాడమీ కోచ్ కె. వి. కిరణ్ కుమార్ కోచ్ గా, కిరణ్ రెడ్డి మేనేజర్ గా వ్యవహరించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా భాస్కర్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు తెలంగాణ రాష్ట్ర బాస్కెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు మంథని రాజేందర్ రెడ్డి జట్టు సభ్యులను, కోచ్ మేనేజర్లను ప్రత్యేకంగా అభినందించారు.

## దర్గా ఉరిసే శరీఫ్ - గంధాలు





టైమ్స్ వార్త- మాక్లూర్

మాక్లూర్ మండల సింగంపల్లి తాండా గ్రామ పంచాయతీ శివారులోగల, సయ్యద్ హజ్రత్ ఖాజమైనొద్దీన్ చిస్టి (రహమతుల్ల హలై )నేడు 07 -01-2025 మంగళవారం , ఉరిసే శరీఫ్ గంధాల కార్యక్రమం యున్న దని, దర్గా నిర్వకులు ఇస్మాయిల్ తెలియ జేశారు. గంధాల కార్యక్రమం అనంతరం దర్గా వద్ద దేవుని ప్రసాదంగా, భక్తు లందరికి అన్నదాన కార్యక్రమం యున్నదని, అలాగే ఖవాలి కార్య క్రమం యుంటుందని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని దర్గా నిర్వకులు ఇస్మాయిల్ వారికుటుంబఅభ్యులు తెలిపారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగుల సంకెళ్లు తెంచమంటూ వినూత్న నిరసన

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం నిజామాబాద్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ చౌరస్తాలోని ధర్నా చౌక్ వద్ద సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరవధిక సమ్మె 31వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా చేతులకు తాళ్లు కట్టుకొని రోడ్డు కిరువైపులా నిలబడి సమగ్ర శిక్ష ఉద్యోగుల సంకెళ్లు తెంచమంటూ నినాదాలు చేస్తూ వినూత్నంగా నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కే. రాజు మాట్లాడుతూ గత దశాబ్ద కాలంగా సమగ్ర శిక్ష లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల బానిస సంకెళ్లను విడిపించాలని,తక్షణమే రెగ్యులరైజ్ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విన్నవించు కున్నారు. అదే విధంగా ఈ సమ్మెకు సంఘీభావం తెలియజేయడానికి జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి డి. సంజీవ్ పెర్కిట్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు ఏం. శ్రీనివాస్ వచ్చారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్,జిల్లా కోశాధికారి ప్రసాద్, నాయకులు అంబదాసరావు,అంజయ్య, రాజు, విద్యాసాగర్, నాగేష్ గౌడ్, సంతోష్, అప్సర్, గంగాధర్, సుప్రజా రాణి తదితరులు పాల్గొన్నారు.

## సమాజ సేవే మాధవసేవ సమాజ సేవ జాతీయ అవార్డు గ్రహీత బుద్ధిరాజ్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



సమాజ సేవే మాధవ సేవతో సమానమని నిజామాబాద్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బుద్దిరాజ్ అన్నారు. బహుజన రచయితల 17వ జాతీయ సమ్మేళనం సందర్భంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జాతీయ అవార్డును బుద్ధిరాజ్ కు ఆదివారం హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బహుజన సాహిత్య అకాడమి జాతీయ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ అందజేశారు. ఈ సందర్భంగా సోమవారం ప్రిన్సిపాల్ బుద్ధిరాజ్ ను కళాశాల అధ్యాపక బృందం ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో బుద్ధిరాజ్ మాట్లాడు తూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకొని 2007వ సంవత్సరం నుంచి గోసంగి సమాజం కోసం తాను నిర్వహించిన సమాజ సంక్షేమ, విద్య విజ్ఞానార్జన ప్రాముఖ్యత, ప్రభుత్వ పథకాల సద్వినియోగం, సమాజం లో చైతన్యం తీసుకురావడానికి చేసిన కృషికి అవార్డు అందజేసారన్నారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో గోసంగి సమాజ సేవా విభాగం, ఉద్యోగుల సంక్షేమ సంఘం, యువజన సంఘం, మహిళా విభాగం, విద్య ట్రస్ట్ ద్వారా సేవలందజేయడానికి చేసిన కృషి ఫలితమే ఈ అవార్డు అని అన్నారు. ప్రతి వ్యక్తి తాను వ్యక్తి గతంగా సమాజాభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ అధ్యాపకుల సంఘం జిల్లా అధ్యక్షులు నర్సయ్య, కళాశాల సీనియర్ అధ్యాపకులు ఫయీముద్దీన్, అధ్యాపకుల పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఎన్నికల్లో ఇచ్చిన రైతు భరోసా హామీ మేరకు రైతులకు 12000 రూపాయలు రైతు భరోసా, భూమిలేని పేదలకు 12000 రూపాయలు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, రేషన్ కార్డుల మంజూరు వీటన్నింటినీ ఈ నెల 26 తేదీన చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన సందర్భంగా నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కేశ వేణు ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, రత్నాకర్, జావేద్ అక్రమ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు విపుల్ గౌడ్, సేవాదళ్ సంతోష్, బొబ్బిలి రామకృష్ణ, ఈసా, అబ్దుల్ అజీజ్, అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

## మా గ్రామానికి సొసైటీ ఇవ్వాలని వినతి



టైమ్స్ అఫ్ వార్త - మాక్లూర్.

మా గ్రామానికి సొసైటీ ఇవ్వాలని జిల్లా సహకార అధికారి కి వినతిపత్రం, కల్లెడి గ్రామస్థులు అందించారు. ఇంతకు మునుపు కల్లడి గ్రామంలో చిన్నపూర్, మామిడిపల్లి, గుత్ప, రాంచంద్రపల్లి డికంపల్లి, గ్రామాల ప్రజల సౌకార్యార్థం వ్యసాయసహకారం సంఘం యుండేదని ఇప్పుడు మాక్లూర్ సొసైటీలో కలిపారని, దానివలన మాగ్రామంతోపాటు, ఈ గ్రామాలలో ఇబ్బందులు ఏర్పడుతున్నాయని, కనుక మాకు తిరిగి కల్లడి గ్రామంలో సొసైటీఏర్పాటు చేయాలని, సొసైటీకి సరిపడా గోదాములు, కావలసిలిన కాలిస్థలం యున్నదని కల్లడి గ్రామస్తులు డిసిఓ కు వినతిపత్రంలో తెలియజేశారు.

## సౌత్ ఇండియా యూనివర్సిటీ టోర్నమెంట్‌కు మగ్గిడి పూర్వ విద్యార్థులు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్







సౌత్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్ కు మగ్గిడి గ్రామానికి చెందిన క్రీడాకారులు ఎంపికైనట్లు ఆ గ్రామ జిల్లా పరిషత్ హై స్కూల్ ఫిజికల్ డైరెక్టర్ మధు తెలిపారు. ఈనెల 7 నుంచి 11వ తేదీ వరకు చెన్నైలో గల జెప్పియర్ యూనివర్సిటీలో వాలీబాల్ సౌత్ ఇండియా యూనివర్సిటీ ఛాంపియన్షిప్ బాలికల విభాగంలో జరుగుతుందన్నారు. ఇందులో మగ్గిడి పాఠశాల పూర్వ విద్యార్థినిలు నవీన, కీర్తి తమ తమ యూనివర్సిటీల తరపున ప్రాతినిధ్యం వహించనున్నట్లు తెలిపారు. నవీన ప్రస్తుతం మల్లారెడ్డి ఇన్స్టిట్యూట్లో బీటెక్ రెండవ సంవత్సరం చదువుతుంది. ఈమె ఉస్మానియా యూనివర్సిటీ తరపున, కీర్తి గిరిరాజు ప్రభుత్వా డిగ్రీ కాలేజీలో డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతూ తెలంగాణ యూనివర్సిటీ టోర్నమెంట్లో పాల్గొంటున్నారు. వీరి ఎంపిక పట్ల గ్రామ మాజీ సర్పంచ్ సుమలత నర్సయ్య, వీడిసి సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు హరిత మేడం, ఉపాధ్యాయ సిబ్బంది, పీడి మధు వర్షం వ్యక్తం చేశారు.

## ఎడపల్లి మండలంలో విద్యార్థులకు క్విజ్ పోటీలు...




టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలోని జానకంపేట్ , పోచారం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో సోమవారం వర్డ్ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఈ క్విజ్ పోటీలు నిర్వహించారు. అనంతరం వారికి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధి కమ్యూనిటీ కోఆర్డినేటర్ రజిత, చంద్రశేఖర్ లు మాట్లాడుతూ... కౌమార దశ శిక్షణ కార్యక్రమంలో భాగంగా 8, 9, 10,తరగతుల విద్యార్థులకు వివిధ అంశాలపై వివరించామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
07-01-2025


# తెలంగాణలో షేక్ హ్యాండ్స్ వద్దు: రేవంత్ సర్కార్ హైఅలర్ట్ మార్గదర్శకాలు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



చైనాలో మెటాన్యుమోవైరస్ (హెచ్ఎం పి వి) శరవేగంగా విస్తోరిస్తోన్న ప్రస్తుత పరిస్థితుల్లో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. ముందస్తు చర్యలు చేపట్టింది. కేంద్ర వైద్య ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఇచ్చిన సూచనలకు అనుగుణంగా శరవేగంగా నిర్ణయాలను తీసుకుంది. ఈ మేరకు తెలంగాణ ప్రజారోగ్యం- కటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ డైరెక్టర్ డాక్టర్ బీ రవీందర్ నాయక్ ఓ ప్రకటన విడుదల చేశారు. ఇప్పటివరకు రాష్ట్రంలో ఒక్క హెచ్ఎంపీవీ కేసు నమోదు కాలేదని స్పష్టం చేశారు. దీని బారిన పడకుండా ఉండటానికి పలు సూచనలు ఇచ్చారు. హెచ్ఎంపీవీ మరో రెస్పిరేటరీ వైరస్ అని, చలికాలంలో జలుబు, ఫ్లూతరహాలక్షణాలుకనిపిస్తాయని వివరించారు.ప్రత్యేకించి-చిన్నపిల్లలు, వయోధిక వృద్ధులు దీని బారిన పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ప్రజలు కొన్ని సూచనలను తప్పనిసరిగా పాటించాల్సి ఉంటుందనికోరారు.చేయాల్సినవి- చేయకూడని వివరాలను ఈ ప్రకటనలో పొందుపరిచారు. చేయాల్సినవి.. 1. దగ్గు, తుమ్ముతున్నప్పుడు నోటికి లేదా ముక్కుకు హ్యాండ్ కర్చీఫ్ లేదా టిష్యూ పేపర్ను అడ్డు పెట్టుకోవాలి. 2. సబ్బు లేదా అల్కహాల్తో కూడిన శానిటైజర్తో తరచూ చేతులను శుభ్రపర్చుకోవాలి. 3. గుంపుగా ఉండే ప్రదేశాలకు వెళ్లకూడదు. అలాంటి ప్రదేశాలకు వెళ్లాల్సి వస్తే జాగ్రత్తలు తీసుకోవాలి. ఫ్లూతో బాధపడుతున్న వారికి దూరంగా ఉండాలి. 4. జ్వరం, దగ్గు, జలుబుతో బాధ పడుతున్నప్పుడు బహిరంగ ప్రదేశాలకు వెళ్లకూడదు. గుంపులో తిరగకూడదు. 5. చాలినంత మంచినీళ్లు తీసుకోవాలి. పౌష్టికాహారాన్ని స్వీకరించాలి. 6. అనారోగ్యం బారిన పడిన ప్పుడు ఇతరులను కలుసుకోవడాన్ని తగ్గించాలి. ఇంట్లోనే ఉండాలి. 7. గాలి ధారాళంగా వచ్చేలా చేసుకోవాలి. 8. కంటి నిండా నిద్రపోవాలి. చేయకూడనివి.. 1. ఇతరులకు షేక్ హ్యాండ్స్ ఇవ్వకూడదు. 2. ఒకసారి వినియోగించిన టిష్యూ పేపర్లు, హ్యాండ్ కర్చీఫ్ను మళ్లీ వాడకూడదు. 3. అనారోగ్యంతో బాధపడుతున్న వారితో దూరంగా ఉండాలి. 4. తరచూ కంటిని నలుపుకోవడం, ముక్కు, నోటిని చేత్తో తుడుచుకోవడాన్ని మానుకోవాలి. 5. బహిరంగ ప్రదేశాల్లో ఉమ్మివేయకూడదు. అని సూచించారు. ఈ సూచనలు ప్రజలు పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ ప్రభుత్వం కోరింది .

## అయ్యప్ప ఆలయానికి ట్రాన్స్ఫార్మర్ మంజూరు చేసిన ఎమ్మెల్యే



టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

సదాశివనగర్ మండల కేంద్రంలో నూతనంగా అయ్యప్ప ఆలయా నిర్మాణానికి కరెంటు లేక తీవ్ర ఇబ్బంది ఏర్పడడంతో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావు ట్రాన్స్ఫార్మర్ మంజూరు చేశారు. ట్రాన్స్ఫార్మర్ కి అయ్యప్ప స్వాములు, కాంగ్రెస్ స్థానిక నాయకులు కొబ్బరికాయలు కొట్టి పూజలు నిర్వహించారు. మండల కేంద్రంలో గల అయ్యప్ప స్వాములు సదాశినగర్ కాంగ్రెస్ పార్టీ నాయకుల దృష్టికి తీసుకురావడంతో వారు శాసనసభ్యులు మదన్ మోహన్ రావు దృష్టికి సమస్యను తీసుకెళ్లారు.వెంటనే స్పందించి ట్రాన్స్ఫార్మర్ మంజూరు చేసి కరెంటు సమస్యను తీర్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గురు స్వామి రాజు, మాజీ వైస్ ఎంపీపీ గాదరి శ్రీనివాస్ రెడ్డి, ఎస్సీ విభాగం,అధ్యక్షులు మద్దెల బాగయ్య, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వడ్ల రాజేందర్, ఎస్సీ సెల్ మండల జనరల్ సెక్రటరీ జగ్గ బాలరాజ్, సీనియర్ నాయకులు కోతి లింగారెడ్డి, సుధాకర్ రెడ్డి, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కోతి మహేందర్, జనగామ రాములు, జనగామ రాజు, స్వామి పెసర సాయిలు, స్వామి, చందు, అయ్యప్ప స్వాములు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నేడే బాన్సుడకు మంత్రి జూపల్లి కృష్ణారావు రాక...

## ఏర్పాట్లు పరిశీలించిన పోచారం



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

7వ తేది మంగళవారం రోజున బాన్సువాడ పట్టణ కేంద్రంలో నూతనంగా నిర్మించిన ఎక్సైజ్ కార్యాలయం ప్రారంభోత్సవానికి ,అమృత్ 2.0లో భాగంగా పట్టణంలో మంచినీటి సరఫరా పనుల శంకుస్థాపన కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు హాజరు కానున్న సందర్భంగా సభాస్థలాన్ని పరిశీలించి సంబంధిత అధికారులకు తగు సూచనలు చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి , రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజు , కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ డీసీసీబీ చైర్మన్ శ్రీ పోచారం భాస్కర్ రెడ్డి .ఏర్పాట్ల పరిశీలనలో పట్టణ మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్ ,స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు,అధికారులు పోచారం వెంట ఉన్నారు.

## ఐదేళ్లుగా ఎత్తిన చేయిని దించలేదు...

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

మహాకుంభమేళా కోసం ప్రయాగ్ రాజ్కు వేలాది మంది సాధువులు, బాబాలు చేరుకుంటున్నారు. వీరిలో కఠిన దీక్షలు తీసుకున్న సాధువులు ప్రత్యేకంగా నిలుస్తున్నారు. హరివంశగిరి బాబా ఐదేళ్లుగా తన ఎడమ చేతిని పైకి ఎత్తి ఉంచారు. ఇలా 12 ఏళ్లపాటు ఉండాలని దీక్ష తీసుకున్నట్లు ఆయన తెలిపారు. అలాగే 32 ఏళ్లుగా స్నానం చేయకుండా ఉన్న 58 ఏళ్ల గంగాపురి మహారాజ్ ఇటీవల వార్తల్లో నిలిచారు.

## సంక్రాంతి సెలవుల్లో యువత క్రికెట్ టోర్నమెంట్ ను సద్వినియోగం చేసుకోండి..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

రాబోయే సంక్రాంతి సెలవుల్లో క్రీడాకారులు క్రికెట్ టోర్నమెంట్ ను సద్వినియోగం చేసుకోవాలని ఫ్రెండ్స్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు ప్రవీణ్, నాగరాజు, రాము సంతోష్ లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఈ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని వివరించారు మీరు మండలంలో కొనసాగే క్రికెట్ టోర్నమెంట్ కు అధిక సంఖ్యలో క్రీడాకారులు తమ టీం లతో విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు విన్నర్ కు క్యాష్ ప్రైస్ 12,16తో పాటు ట్రోఫీ మెంబర్ అఫ్ కు 8100 పదాలతో పాటు ట్రోఫీని అందజేస్తామని వివరించారు. ఈ టోర్నమెంట్లో ప్రతి మ్యాచ్ కి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ ఉంటుందన్నారు. ఈ నెల 10 నుంచి మ్యాచ్లో ప్రారంభమవుతాని క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాలకు సెల్ : 9652921268, 9014707079 లకు సంప్రదించాలన్నారు.

## సింగరేణి సీఎండి కి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



హైదరాబాద్ లోని సింగరేణి భవన్ లో సింగరేణి సిఎండి ఎన్ బలరాం నకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, చెన్నూరు మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి, ఆయనకు పుష్పగుచ్ఛం అందించి, నూతన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## అథ్లెటిక్ క్రీడాకారుని సన్మానించిన ఏరియా జిఎం

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



తెలంగాణ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్ పోటీలలో బహుమతులు సాధించిన ఏరియాకు చెందిన క్రీడాకారుడు పి సమ్మయ్య ను ఏరియా జిఎం జి దేవేందర్ అభినందించారు. సోమవారం ఏరియా జిఎం కార్యాలయంలో ఆయన సమ్మయ్య ను అభినందిస్తూ, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏరియా జిఎం జి దేవేందర్ మాట్లాడుతూ, హైదరాబాద్ గచ్చిబౌలి జరిగిన 11వ తెలంగాణ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్ పోటీలలో ఏరియాలో సర్వే విభాగంలో ఏఎస్ఓ గా పనిచేస్తున్న పి సమ్మయ్య క్రీడలు పట్ల ఆసక్తితో, పోటీల్లో పాల్గొని, 5కే రన్ లో బంగారు పతకం, 1500 మీటర్ల పరుగులో వెండి పతకం, 800 మీటర్ల పరుగులో కాంస్య పతాకాన్ని సాధించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా సర్వే అధికారులు ఉజ్వల్ బందోపాధ్యాయ, సర్వే సిబ్బంది ప్రసాద్, నరేష్ లు పాల్గొన్నారు.

## రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి సమీక్ష



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:


బాన్సువాడ పట్టణ కేంద్రంలోని ఎంఎల్ఏ క్యాంప్ కార్యాలయంలో రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో సోమవారం సాయంత్రం సమీక్ష సమావేశంనిర్వహించినతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి , రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మెన్ శ్రీ కాసుల బాల్ రాజ్. ఈ కార్యక్రమంలో బాన్సువాడ సబ్ కలెక్టర్ శ్రీమతి కిరణ్మయి , బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో , కాంగ్రెస్ నాయకుడు యండి. దావూద్ , నిజాంసాగర్ ప్రాజెక్టు సి ఈ శ్రీనివాస్, ఎస్ సి రాజశేఖర్ ఈ ఈ బలరాం , డిఈలు జగదీష్ , శ్రావణ్ కుమార్ రెడ్డి , నియోజకవర్గ తహసిల్ దారులు ఇరిగేషన్ ఏఈ లు, తదితరులు, పాల్గొన్నారు.

## బిచ్కుందలో ఘనంగా సిఐటియు జెండ ఆవిష్కరణ..

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

అంగన్వాడీ యూనియన్, అల్ ఇండియా పెడరేషన్ ఏర్పడిన రోజు పురస్కరించుకొని సోమవారం బాన్సువాడ డివిజన్ పరిధిలోని బిచ్కుంద మండల కేంద్రం లోని అంబేద్కర్ చౌరస్తా వద్ద సి ఐ టి యు జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ యూనియన్ ప్రాజెక్ట్ కార్యదర్శి ఆర్. అనసూయ, నర్సవ్వ ల చేతుల మీదుగా జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమం లో అంగన్వాడీ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు సురేష్ అన్నముఖ్యఅతిథిగాపాల్గొన్నారు. జెండా ఆవిష్కరణ సందర్భంగా సురేష్ అన్న మాట్లాడుతు కేంద్ర ప్రభుత్వం అంగన్వాడీ టీచర్స్, హెల్పర్లకు దేశ వ్యాప్తంగా సుప్రీం కోర్ట్ తీర్పు ప్రకారం గ్రాటివిటీ చెల్లించాలని, గుజరాత్ హై కోర్ట్ తీర్పు ప్రకారం అంగన్వాడీ టీచర్లను మూడో తరగతి, హెల్పర్లను నాలుగవ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ లకు ఎన్నికల సమయం లో మేనిపెస్టో లో ఇచ్చిన హామీలను అమలు చెయ్యాలని శాశ్వత వేతనం 26వేలు ఇస్తామని హామీ ఇచ్చి సంవత్సరం పూర్తయిన నేటికీ దాని ఊసే ఎత్తడం లేదని ప్రభుత్వ తిరుపై ఆయన మండి పడ్డారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి కాలిగా ఏర్పడ్డ పోస్టులను వెంటనే భర్తీ చెయ్యాలని, అంగన్వాడీ లకు స్వంత భావనలు లేని వాటికి వెంటనే నిధులు కేటాయించి నూతన అంగన్వాడీ భావనలు నిర్మించాలని అన్నారు. సిదిలావస్థకు చేరిన అంగన్వాడీ కేంద్రాలను వెంటనే మరమ్మత్తు లు చేయించాలని అన్నారు. మిని అంగన్వాడీ కేంద్ర లను మెయిన్ కేంద్రాలుగా గుర్తించనప్పటికి నేటికి వారికి మిని వేతనాలే ఇస్తున్నారని తక్షణమే పెండింగ్ లో ఉన్న వేతనాలు మంజూరు చెయ్యాలని, సీనియరటి ప్రకారం అరులైన హెల్పర్లను ప్రమోషన్ లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమం లో ఆర్. అనసూయ, శారద, లక్ష్మి, రుక్మిణి, నర్సవ్వ, శ్వేత, శాంత, అనిత, సునీత,గోవింద్, ఆడేప్ప, సాయిలు, రూపుసింగ్, భూమయ్య, సాయన్న, లింగురం లు పాల్గొనగ అంబేద్కర్ యువజన సంఘం జుక్కల్ నియోజకవర్గ నాయకుడు పరశు రామ్ పాల్గొని కార్మికులకు మద్దత్తు తెలిపారు.

## వివాహ విందుకు హాజరైన మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం వర్ని మండల కేంద్రంలోని విఎంఆర్ ఫంక్షన్ హాల్ లో వర్ని మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు అబ్దుల్ కరీం బావమరిది మహమ్మద్ నిసార్ వివాహ విందుకు సోమవారం హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి.ఈ వివాహ విందులో బాన్సువాడ నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు భాస్కర్ రెడ్డి వెంట ఉన్నారు.

## సీఎం సహాయనిది చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పోచారంశ్రీనివాస్ రెడ్డి..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ గ్రామీణ మండలం బోర్లం గ్రామానికి చెందినలబ్ధిదారు చింత కిందికళ్యాణి కు మంజూరైన రూ. 26000వేలు సీఎం సహాయ నిధి చెక్కును తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి నివాసంలో సోమవారం లబ్ధిదారులకు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నేర్రె నరసింహులు బాన్సువాడ రెడ్ క్రాస్సొసైటీచైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, బోర్లం రెడ్డి సంగం అధ్యక్షులు పట్లోళ్ల పర్వా రెడ్డి, బోర్లం నాయకులు రాజేశ్వర్ గౌడ్, గోపన్ పల్లి సాయిలు, సయ్యద్ జలీల్, మన్నె చిన్న సాయిలు, బేగరి డాక్టర్ సాయిలు, కాపర్తి భరత్ సేట్ ,మన్నె రమేష్, మన్నె నాగభూషణం, తదితరులు, పాల్గొన్నారు.

## రైతుల పార్టీ కాంగ్రెస్ పార్టీ

- రైతుల రాజ్యం కాంగ్రెస్ పార్టీ తోటే
- ముఖ్యమంత్రి చిత్రపటానికి పలాభిషేకం చేసిన కాంగ్రెస్ నాయకుడు
- డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గునీగంటి కమలాకర్



టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా పంటపై హర్షం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ చిత్రపటాలకు పాలాభిషేకం. సోమవారం డోర్నకల్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రావుల రాంరెడ్డి ఆదేశాల మేరకు చిన్న గూడూరు మండల కేంద్రంలోని దాశరధి సెంటర్ ఆవరణంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మారబోయిన వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో రైతు భరోసా వేసిన సందర్భంగా పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా గునీగంటి కమలాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమలాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తోనే రాష్ట్ర రైతులకు మేలు జరుగుతుందని ఇచ్చిన ఆరు గ్యారెంటీలో భాగంగా ఈరోజు రైతు భరోసా ఇవ్వడం సంతోషమని అన్నారు. టిఆర్ఎస్ నాయకులు ఎన్ని అబద్ధాలు చెప్పినా ప్రజలు నమ్మే పరిస్థితి లేదని గుర్తు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్ నేతృతంలో నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు సుధ గాని నగేష్, పట్ల కిరణ్, సీనియర్ నాయకులు బిక్కు, మాజీ వైస్ ఎంపీపీ పిల్లి వీరన్న, మార్కెట్ కమిటీ మెంబర్ ఆవుల బిక్షపతి, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆదాం, యూత్ అధ్యక్షులు దాసరి రాజు ముదిరాజ్, మైనార్టీ సెల్ అధ్యక్షులు జహంగీర్, చిన్నగూడూరు గ్రామ అధ్యక్షులు భత్యం రమేష్, మహిళా సెల్ అధ్యక్షులు శోభ, ఇందిరమ్మ కమిటీ సభ్యులు జంపాల శ్రీనివాస్, చాట్ల రామచంద్రు, మధ్యల రమేష్, నాయకులు దాచారి శ్రీను, రాములు, సీనియర్ నాయకులు గంగరబోయిన శ్రీను, నిరంజన్, పులి వెంకన్న, ఉపేందర్, మోహన్, వెంకన్న, కొండ యాకన్న, రవి, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
07-01-2025


## ఉచిత కుట్టు మిషన్ల కొరకు దరఖాస్తుల స్వీకరణ

**జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి నీరటి రాజేశ్వరి**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

తెలంగాణ క్రైస్తవ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా ఇందిరా మహిళా శక్తి పథకం క్రింద అర్హత గల క్రైస్తవ మైనార్టీ మహిళల నుండి ఉచిత కుట్టు మిషన్ల కొరకు ఆన్లైన్లో దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి నీరటి రాజేశ్వరి సోమవారం ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఆన్లైన్లో tgobmms.cgg.gov.in వెబ్సైట్ నందు ఈ పథకాన్ని ప్రారంభించడం జరిగిందని, అర్హులైన క్రైస్తవ మహిళలు జనవరి 20 లోగా దరఖాస్తు చేసుకోవాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## కేకే ఓసిపి ని సందర్శించిన సింగరేణి డైరెక్టర్

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



సింగరేణి ఏరియాలోని కేకే ఓసిపి ని సోమవారం ఏరియా జిఎం జి దేవేందర్ లతో కలిసి సింగరేణి ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్ డైరెక్టర్ జి వెంకటేశ్వర్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా పని ప్రదేశాలు పరిశీలించడంతోపాటు ఉత్పత్తి ఉత్పాదకతపై సమీక్ష సమావేశం నిర్వహించి, రవాణాకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సంబంధింత అధికారులకు పలు సలహాలు సూచనలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు అంకితభావంతో పనిచేసినప్పుడే నిర్దేశిత లక్ష్యాలు చేరుకోవడానికి మార్గం సులువుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ వెంకటరమణ, ఓసిపి ప్రాజెక్ట్ అధికారి మల్లయ్య, మేనేజర్ రామరాజు, సేఫ్టీ అధికారి కుష్వా లు పాల్గొన్నారు.

## సదరం శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారి కిషన్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలో జనవరి 9 నుండి నిర్వహించనున్న సదరం శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారి కిషన్ సోమవారం ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, అభ్యర్థులు మీ-సేవలో నిర్ణీత తేదీలలో స్లాట్ బుక్ చేసుకుని, నూతన సర్టిఫికెట్, కాలపరిమితి పూర్తి అయిన వారు రెన్యువల్ కొరకు సకాలంలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించే సదరం శిబిరాలకు హాజరు కావాలని తెలిపారు. జనవరి 9, 17, 22, 30 లలో శారీరక వికలాంగులు(ఆర్థో) 60, జనవరి 20న మూగ, చెవుడు (50), జనవరి 24న కంటిచూపు (25), జనవరి 28న మానసిక వికలాంగులు (50) లకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మీ-సేవ కేంద్రంలో స్లాట్ బుక్ చేసుకొని, వెయింట్ లిస్టు నందు ముందు ఉన్న వారి మొబైల్ నెంబర్ కు సదరం క్యాంపు రావలసిన తేది మెసేజ్ వస్తుందని, మెసేజ్ వచ్చిన వారు మాత్రమే కేటాయించిన తేదీలలో సదరం శిబిరానికి సంబంధిత పత్రాలతో హాజరు కావాలని సూచించారు. సదరం ధృవపత్రం కాలపరిమితి ముగిసి, రెన్యువల్ కొరకు జనవరి 8న ఉదయం 11.30 గంటలకు మీ-సేవలో స్లాట్ బుక్ చేసుకునేందుకు అవకాశం కల్పించడం జరిగిందని, అభ్యర్థులు సకాలంలో శిబిరానికి హాజరై సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## సామాన్య మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



రాష్ట్రంలో సామాన్య మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ఆవరణలో ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా హాజీపూర్ మండలం ముల్కల్ల గ్రామపంచాయతీలోని వీరాంజనేయ గ్రామ సంఘం-రాజరాజేశ్వరి చిన్న సంఘం సభ్యురాలు సుద్దాల విజయ పొందిన సంచార చేపల విక్రయ వాహనాన్ని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివాస్ రావు, హరికృష్ణ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా వివిధ అంశాలలో స్వయం సహాయక సంఘాల మహిళలను ప్రోత్సహిస్తూ, ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు అవకాశం కల్పించడం జరుగుతుందని తెలిపారు. చేపల విక్రయ వాహనంలో తాజా చేపలు, అన్ని రకాల రుచికరమైన ఫిష్ ఫ్రై లభిస్తాయని తెలిపారు. లబ్ధిదారులకు కేటాయించిన 10 లక్షల రూపాయల ప్రాజెక్టు విలువలో 4 లక్షల రూపాయలు సభ్యురాలి వాటాధనం, 6 లక్షల రూపాయలు ప్రభుత్వ రాయితీ ఉందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, ఆర్థిక స్వావలంబన పొందాలని సూచించారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు అవసరమైన అన్ని రకాల శిక్షణ అందిస్తామని, మహిళలు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాన్ని అందిపుచ్చుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలిపారు. ఈ వాహనం ద్వారా చేపలు పొందేందుకు 7416639967 నెంబర్ ను సంప్రదించవచ్చని, ప్రజలు ఈ వాహనాన్ని వినియోగించుకొని లబ్ధిదారులను ప్రోత్సహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు..

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తుల పరిష్కారంపై సంబంధిత అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివాస్ రావు, హరికృష్ణ లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. నెన్నెల మండలం పొట్యాల గ్రామానికి చెందిన తిరుమలేష్, అర్క నారాయణలు పొట్యాల్, కొంపల్లి గ్రామాలలో దాదాపు 300 జనాభా ఉందని, ప్రజల సౌకర్యార్థం పొట్యాల నూతన గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. భీమిని మండలం పెద్దపేట గ్రామానికి చెందిన అరికిల్ల విజయ తాను కూలీ పని చేసుకుంటూ తడకల ఇంటిలో నివసిస్తున్నామని, తమకు ఒక ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. తాండూర్ మండలం అచ్చలాపూర్ గ్రామానికి చెందిన జాడి (వడాల) పెంటయ్య తనకు గల వ్యవసాయ భూమి నల్లవాగు ప్రాజెక్టులో ముంపుకు గురయిందని, నష్టపరిహారం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కాసీపేట మండల కేంద్రానికి చెందిన బన్న రోహిత్ కుమార్ సరైన సమాచారం లేకపోవడంతో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో తన వివరాలు ఇవ్వలేకపోయానని, అవకాశం కల్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మంచిర్యాల జిల్లాకు చెందిన తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు తమ దరఖాస్తులో ప్రభుత్వం చేపట్టే సంక్షేమ, అభివృద్ధి పథకాలు, 6 గ్యారంటీలను కళాజాతల ద్వారా ప్రజలలోకి తీసుకువెళుతున్నామని, తమకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. వేమనపల్లి మండలం దస్నాపూర్ గ్రామానికి చెందిన గురుండ్ల చంద్రుమెర గొర్లపల్లి గ్రామ శివారులో గల తన భూమి ఆర్ అండ్ ఆర్ కొత్త కాలనీలో పోయినట్లుగా చూపుతుందని, తన భూమిలో ఎలాంటి భూసేకరణ జరుగలేదని, ఈ విషయమై విచారించి, తనకు పట్టా పాస్ పుస్తకం ఇప్పించి, న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ది నేషనల్ అంబేద్కర్ సేన సంస్థ ప్రతినిధులు తమ దరఖాస్తులో మందమర్రిలో వైద్య కళాశాల, డిగ్రీ కళాశాల మంజూరు చేయాలని కోరారు. నస్పూర్ మండలం ఆర్ అండ్ ఆర్ కాలనీ సింగాపూర్కు చెందిన అట్కపురం రాయమల్లు తనకు గ్రామంలో ఉన్న భూములు సింగరేణి సంస్థ ఓపెన్ కాస్టులో కోల్పోయామని, తన కుమారుడికి సింగరేణిలో ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ప్రజా వాణి కార్యక్రమంలో 29 దరఖాస్తులు అందాయని, ప్రతి దరఖా స్తును క్షుణ్ణంగా పరిశీలించి, క్షేత్రస్థాయిలో పరిష్కరించే విధంగా సంబంధిత అధికారుల సమన్వయంతో కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మంచిర్యాలలో వందే భారత్ రైలు నిలుపుదల చేయాలి

**బిజెపి ఆధ్వర్యంలో కేంద్ర మంత్రికి వినతి పత్రం**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



సికింద్రాబాద్, నాగపూర్ ల మధ్య నడుస్తున్న వందే భారత్ రైలుకు మంచిర్యాల రైల్వే స్టేషన్లో నిలుపుదల ఇవ్వాలని బిజెపి నాయకులు రఘునాథ్ వెరబెల్లి కోరారు. ఈ మేరకు సోమవారం హైదరాబాద్ చర్లపల్లి రైల్వే స్టేషన్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి వి సోమన్న కు బిజెపి ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ, కేంద్రాల రైల్వే మంత్రిత్వ శాఖ నివేదిక మేరకు దక్షిణ మధ్య రైల్వేలో ఆధాయపరంగా మంచిర్యాల రైల్వే స్టేషన్ కు నాన్ సబరన్ గ్రేడ్ రైల్వే స్టేషన్ (ఎన్ఎస్జి-4) జాబితాలో 30వ స్థానంలో ఉందని, అత్యధిక ఆదాయం ఉన్న మంచిర్యాల రైల్వే స్టేషన్లో వందే భారత్ రైలు నిలుపుదల చేయడం లేదని తెలిపారు. ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలో ఒక్క రైల్వే స్టేషన్లో సైతం వందే భారత్ రైల్ నిలుపుదల లేదన్నారు. రామగుండం, మంచిర్యాల రైల్వే స్టేషన్ల మధ్య తక్కువ దూరం ఉందని, మంచిర్యాల రైల్వే స్టేషన్లో వందే భారత్ రైలు నిలపడం లేదని అదే చంద్రపూర్, బల్లార్షా ల మధ్య తక్కువ దూరం ఉన్న, రెండు స్టేషన్లో రైలు నిలుపుదల సదుపాయం ఉందన్నారు. మంచిర్యాల నుండి నిత్యం అనేకమంది వ్యాపారులు, విద్యార్థులు, ఉద్యోగులు, హైదరాబాద్ కు, నాగపూర్ కు ప్రయాణిస్తూ ఉంటారని, మంచిర్యాల రైల్వే స్టేషన్లో వందే భారత్ రైలు నిలిపితే రైల్వే సంస్థకు అధిక ఆదాయం రావడంతో పాటు ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ విషయమే సంబంధించిన రైల్వే అధికారులు స్పందించి మంచిర్యాల రైల్వేస్టేషన్లో వందే భారత్ రైలు నిలుపుదల కల్పించే విధంగా కృషి చేయాలని కోరారు. దీనిపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందిస్తూ, త్వరలోనే మంచిర్యాలలో వందే భారత్ రైలు నిలిపేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల బీజేపీ పట్టణ అధ్యక్షుడు వంగపల్లి వెంకటేశ్వరరావు, మంచిర్యాల మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గాజుల ముఖేష్ గౌడ్, నాయకులు బెల్లంకొండ మురళీధర్, జయ రామారావు లు పాల్గొన్నారు.

## మరోసారి కుటుంబ సర్వే నిర్వహించాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



జిల్లాలోని కాసీపేట మండల పరిధిలో ఇంటింటికి కుటుంబ సర్వే నిర్వహించగా ముందస్తు సమాచారం లేకపోవడం వల్ల కొంతమంది సర్వేలో పాల్గొనలేకపోయారని మరోసారి సర్వే నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఎన్జీవో బన్న లక్ష్మణ్ దాస్, కోనూరు గ్రామ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ నాయకులు ఉత్తురి సత్తయ్య, ఓరియంట్ సిమెంట్ వర్కర్స్ యూనియన్ మాజీ ప్రధాన కార్యదర్శి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఏనుగు తిరుపతి రెడ్డి లు కోరారు. సోమవారం కాసీపేట మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మండల ఎంపీడీఓ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఇంటింటి కుటుంబ సర్వేలను గ్రామపంచాయతీ సిబ్బంది ఇందిరా క్రాంతి పథకం సిబ్బంది నిర్వహించగా, ముందస్తు సమాచారం లేకపోవడం వల్ల చాలామంది సర్వేలో పాల్గొనలేకపోయారని తెలిపారు. ఈ విషయమై గ్రామ పంచాయతీ కార్యదర్శు లను సంప్రదించగా తర్వాత చేయిస్తామని తెలిపారని, అనంతరం ఉపాధ్యాయులు వచ్చి, వివరాలు నమోదు చేసుకొని వెళ్లారని, వారిని సంప్రదిస్తే గ్రామపంచాయతీలో అడగమని చెప్పారన్నారు. కానీ పంచాయతీ కార్యదర్శుల వద్ద సరైన సమాచారం లేదని, మానవతా దృక్పథంతో సర్వే చేసుకోలేని వారికి మరొకసారి అవకాశం కల్పించాలని కోరారు.

# ఏఐఎఫ్డిఎస్ రాష్ట్ర ప్లీనరీ సమావేశాలను జయప్రదం చేయండి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య(ఏఐఎఫ్డిఎస్) రాష్ట్ర ప్లీనరీ సమావేశాలకు అధిక సంఖ్యలో హాజరై, విజయవంతం చేయాలని సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, ఎంసిపిఐయు జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ లు పిలుపునిచ్చారు. సోమవారం జిల్లాలోని బెల్లంపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్లీనరీ సమావేశాల కరపత్రాలను విడుదల చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై అనేక విద్యార్థి ఉద్యమాలు నిర్మిస్తుందని, రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి, ప్రజా పోరాటాల నిర్మాణంలో భాగంగానే అన్ని జిల్లాల్లో సంఘం నిర్మాణం చేసుకునే దిశగా జనవరి 22, 23లలో హనుమకొండ, హంటర్ రోడ్ లోని బండారి చిరంజీవి హాల్లో ప్లీనరీ సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 1984లో ఐక్య విద్యార్థి సమైక్య పేరుతో ఆవిర్భావించిన ఈ సంఘం అనేక విద్యార్థి, ప్రజా పోరాటాల్లో కీలకపాత్ర పోషిందని గుర్తు చేశారు. కేంద్రంలో మూడవసారి అధికారం చేపట్టిన బిజెపి ప్రభుత్వం విద్యా కాషాయకరణ చేయడమే ముఖ్యంగా పనిచేస్తుందని ఆరోపించారు. దానికి తగ్గట్టుగా విద్య వ్యవస్థలో పలు మార్పులు చేర్పులు చేస్తూ, దేశ స్వాతంత్ర్య పోరాటంలో ముఖ్యపాత్ర పోషించిన ఎందరో విప్లవకారుల చరిత్రలను పాఠ్య పుస్తకాల నుండి తొలగించి, బలవంతంగా మూఢనమ్మకాలను ప్రేరేపించే విధంగా నూతన జాతీయ విధానాన్ని అమలు చేస్తుందని ఆరోపించారు. విద్యాహక్కు చట్ట ప్రకారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ బడ్జెట్లో విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాల్సి ఉండగా, ప్రతి ఏటా నిధులు తగ్గిస్తూ, విద్యా వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నాయని ఆరోపించారు. దేశంలో అనేక పోటీ పరీక్ష పత్రాల లీకేజీలు అరికట్టడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని, దీంతో విద్యార్థి లోకం పరీక్షలు రాలేకపోక నష్టపోయారని ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ నిధులు 7800 కోట్ల రూపాయలు గత మూడు సంవత్సరాలుగా విడుదల చేయకపోవడంతో సుమారు 13 లక్ష మంది విద్యార్థులు తీవ్ర మనోవేదనకు లోనవుతారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విద్యారంగంపై సమీక్ష నిర్వహించి, విద్యాశాఖ మంత్రిని నియమించి, విద్య రంగ సమస్యల పరిష్కారానికి పెద్ద పీట వేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థను పటిష్టం చేయాలని, పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని, ప్రభుత్వ యూనివర్సిటీ లకు అధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ సమరశీల పోరాటాలు నిర్మించాలనే సంకల్పం నిర్వహించా ప్లీనరీ సమావేశాలకు విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరై, విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## నీల్వాయి పోలీసుల ఆధ్వర్యంలో 25మందికి కంటి ఆపరేషన్లు

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్, ఐపిఎస్, ఐజి ఆదేశాల మేరకు జిల్లాలోని వేమనపల్లి మండలంలోని ఆశ్రమ పాఠశాల వద్ద మావోయిస్టు ప్రభావిత ప్రాంత ప్రజల కోసం నీల్వాయి పోలీసుల ఆధ్వర్యంలో పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన మెగా వైద్య శిబిరంలో కంటి వైద్యులు 67 మంది కంటి సమస్యతో బాధపడుతున్నారని గుర్తించగా, వారిలో 25 మందిని చెన్నూరు సీఐ సుధాకర్, నీల్వాయి ఎస్ఐ శ్యామ్ పటేల్ ఆధ్వర్యంలో సోమవారం మంచిర్యాలలోని శంకర్ నేత్రాలయం సహకారంతో చెన్నూరు పట్టణంలోని కిరణ్ ఆసుపత్రిలో కంటి ఆపరేషన్ శిబిరానికి తరలించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ, కంటి సమస్యతో బాధపడుతున్న మిగతా వారికి మరల తేదీని ప్రకటించి, ఆపరేషన్ క్యాంపుకు తరలించి, కంటి ఆపరేషన్ చేయిస్తామన్నారు. పోలీసులు ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటూ, చట్ట పరిధిలో ప్రజల సమస్యలు పరిష్కారం చేస్తూ, ప్రజల భద్రత, రక్షణ కోసం పని చేస్తారని తెలిపారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
07-01-2025


# సంక్రాంతికి ఊరెళ్తున్నారా..
# అయితే ఈ జాగ్రత్తలు తప్పనిసరి..!

### బాలానగర్ సీఐ నర్సింహా రాజు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి




సంక్రాంతి పండుగ పిల్లలకు సెలవులుండటంతో చాలా మంది ప్రయాణాలు చేస్తారు. ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారు. ఊళ్లకు వెళ్ళే వారు అప్రమత్తంగా ఉండాలని, ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సైబరాబాద్ కమీషనరేట్ పరధిలోని బాలానగర్ పోలీస్ స్టేషన్ సీఐ నర్సింహా రాజు ఓ ప్రకటనలో తెలిపారు. 'సంక్రాంతి పండుగ దృష్ట్యా చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామని, ప్రజలను కూడా అప్రమత్తం చేస్తున్నమన్నారు. రాత్రి వేళల్లో వీధుల్లో గస్తీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ విషయంలో బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా సీఐ నర్సింహా రాజు ప్రజలకు పలు సూచనలు చేశారు. ఇప్పటికే అన్ని కాలనీ లలో సీసీటీవీ లను ఇన్ స్టాల్ చేశారు. తద్వారా ఎన్నో సంచలనాత్మక నేరాలను చేదించామని, ప్రజలు కూడా తమ కాలనీలు, ఇళ్లు, పరిసరాలలో సీసీ కెమెరాలు అమర్చుకోవాలని సూచించారు. ఇంట్లో బంగారు నగలు, నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవడం క్షేమం. ఇంటి డోర్‌కు సెంట్రల్ లాకింగ్ సిస్టంను ఏర్పాటు చేసుకోవడం సురక్షితం. దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ ఇంటి చిరునామా, ఫోన్ నెంబర్‌ను సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు తెలపాలి. దీంతో వారి వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేసుకుని ఊర్లెళ్లిన వారి ఇళ్లపై నిఘాను ఏర్పాటు చేస్తామని సీఐ నర్సింహా రాజు తెలిపారు. కొత్త వ్యక్తుల కదలికలపై 100 డయల్ లేదా సైబరాబాద్ పోలీసు వాట్సాప్ నెంబర్ 9490617444 కు సమాచారం ఇవ్వాలని కోరారు..

# 6 గ్యారంటీల అమలుకై ఉద్యమిద్దాం..

### మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు,
### రాష్ట్ర మాజీ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



చింతకాని మండలం పొద్దుటూరు ఫంక్షన్ హాల్ లో స్థానిక సంస్థల ఎన్నికలపై బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్, మధిర నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ లింగాల కమల్ రాజు, మాజీ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండ బాల కోటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం దాటినప్పటికీ 6 అబద్ధాలు ఆడి అధికారంలోకి వచ్చి హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తుంది రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారు ప్రవేశపెట్టిన అటువంటి రైతుబంధు, దళిత బంధు, రైతు బీమా, రుణమాఫీ, కెసిఆర్ కిట్టు, కళ్యాణ్ లక్ష్మీ ,అనేక సంక్షేమ పథకాలను నిలిపివేసినది కాక వారు ఎన్నికలలో చెప్పిన ఆరు గ్యారెంటీలు అమలు చేయకుండా మాయ మాటలతో ప్రజలను మోసగించారని ఇలాంటి దుర్మార్గమైనటువంటి ప్రభుత్వాన్ని ఎండగట్టి వారికి బుద్ధి రావాలంటే స్థానిక సంస్థలలో బిఆర్ఎస్ పార్టీ సత్తా చాటితే అప్పటికైనా కాంగ్రెస్ పార్టీకి బుద్ధి వచ్చి ఆరు గ్యారెంటీల అమలుకై ప్రయత్నం చేస్తుందని బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ మోసపూరిత వైఖరిని ప్రజలలోకి తీసుకెళ్లి ఎండగట్టి స్థానిక సంస్థలలో గులాబీ పార్టీ సత్తా ఏంటో చూపించాలని దాని కొరకే కష్టపడాలని సూచించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పెంట్యాల పుల్లయ్య, కార్యదర్శి బొడ్డు వెంకట రామారావు, పార్టీ మండల నాయకులు వంకాయలపాటి లచ్చయ్య, మంకెన రమేష్,మాజీ వైస్ ఎంపీపీ గురజాల హనుమంతరావు,వేముల నరసయ్య,ఆళ్ల పానకాలరావు, చాట్ల సురేష్, స్వామినేని అప్పారావు,నన్నక కోటయ్య,మైనార్టీ నాయకులు జావిద్ తదితర పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరైనారు.

## టగ్ ఆఫ్ వార్ జాతీయస్థాయి పోటిలకు వట్టికూటి హరీష్ ఎంపిక

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



మండల పరిధిలోపాతర్లపాడు గ్రామానికి చెందిన వట్టికూటి హరీష్ టంగ్ ఆఫ్ ఆర్ పోటీలకు ఎంపికయ్యాడు. ఈ జాతీయ స్థాయి తాడు లాగుడుఆటల పోటీలకు ఎంపిక కావడం వట్టికూటి హరీష్ ను పాతర్లపాడు గ్రామ ప్రజలు అభినందించారు. ఇలాంటి క్రీడలలో జాతీయస్థాయిలో ఆడటం గ్రామానికి గర్వకారణం అని కొందరు గ్రామ పెద్దలు పేర్కొన్నారు అంతేకాకుండా జాతీయస్థాయిలో తమ ప్రతిభను కనపరిచి గ్రామంలో ఉన్న యువతకు ఆదర్శంగా నిలవాలని చదువుతోపాటు క్రీడలను కూడా ప్రోత్సహించాలని గ్రామ పెద్దలు తెలిపారు.

## ప్రజా ప్రభుత్వంలో పల్లెలన్నీ అభివృద్ధి..

### కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంబటి



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలనలో పల్లెలన్నీ సస్యశ్యామలం అవుతున్నాయని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం మండల పరిధిలో వందనం గ్రామంలో మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు షేక్ పాషా, గ్రామ అధ్యక్షులు సంజీవరెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన సీసీ రోడ్ల శంకుస్థాపనలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క మధిర నియోజకవర్గంలో ప్రతి పల్లెలో అభివృద్ధి ముందుందని రాబోయే నాలుగు సంవత్సరాలలో రోడ్లు లేని గ్రామాలను మనం చూడబోమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు మడిపల్లి భాస్కర్ కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు కొప్పుల గోవిందరావు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కన్నెబోయిన గోపి పందెల్ల పల్లి ఎంపీటీసీ ఓర్సు వీరభద్రం, మహిళా సంఘం మండల అధ్యక్షురాలు తోటకూర ప్రగతి, మం డల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రామకృష్ణ బీసీ సెల్ మండల అధ్యక్షులు చట్టు వెంకటేశ్వర్లు, ఎస్సీ సెల్ మండల నాయకులు వనం చిన్నప్ప తడికమల్ల రమేష్ మైనార్టీ మండల నాయకులు షేక్ మసీద్ షేక్ ఖాసిం కంసాన్ శేషు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## దయాకర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన అంబటి, ఉమ్మినేని



టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం

రాష్ట్ర రెవిన్యూ సమాచార గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ ఇంచార్జి తుంబూరు. దయాకర్ రెడ్డికి జిల్లా టెలికాం అడ్వైజరీ కమిటీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ ,రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య ,వివిధ మండలాల కాంగ్రెస్ నాయకులు తోటకూరి శ్రీనివాసరావు ,మండేపూడి పిచ్చయ్య ,లతా ,పద్మ తదితరులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసినారు.

## ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం



ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించి, పెండింగ్ లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి దరఖాస్తులు స్వీకరించారు.సత్తుపల్లి మండలం గంగారం పి.హెచ్.సి. కు చెందిన ఎన్. మారేశ్వరి తాను కాంటిన్జెంట్ వర్కర్ గా పని చేస్తున్నానని, తనకు నెలకు 5 వేల రూపాయల జీతం ఉందని, గత 30 నెలలుగా హెచ్.డి.ఎస్. బడ్జెట్ లేదని వేతనం ఇవ్వడం లేదని, పెండింగ్ వేతనాలు ఇప్పిస్తూ ఫుల్ టైం లేదా పార్ట్ టైం కాంటిన్జెంట్ వర్కర్ గా నియమించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారికి రాస్తూ పరిశీలించి వెంటనే అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. తల్లాడ మండలం కలకొడిమ గ్రామానికి చెందిన ఆదూరి శిరిషా తాను నిరుపేద ఎస్సి కుటుంబానికి చెందిన మహిళ అని, గతంలో ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇల్లు కొరకు దరఖాస్తు చేసుకున్నానని, ప్రస్తుతం జరుగుతున్న సర్వేలో తన పేరు రాలేదని, తనకు ఇల్లు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఈఈ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. కారేపల్లి మండలానికి చెందిన బాదావత్ రాము ఏన్కూరు మండలం గార్లొడ్డు గ్రామంలోని లక్ష్మీ నరసింహస్వామి టెంపుల్ లో జూనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న నారాయణరావును పర్నా అనంత రామయ్య ట్రస్ట్ కు చేసిన అక్రమ డిప్యూటేషన్ ను రద్దు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, అదనపు కలెక్టర్ కు రాస్తూ దేవాదాయ శాఖ దగ్గర నుంచి నివేదిక తెప్పించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డి.ఆర్.డి.ఓ. సన్యాసయ్య, డి.ఆర్.ఓ. రాజేశ్వరి, కలెక్టరేట్ ఏ.ఓ. అరుణ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

### జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



రాష్ట్రంలోని రంగారెడ్డి జిల్లా తుర్కగూడ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాములు పై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ, రంగారెడ్డి జిల్లా తుర్కగూడ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాములు డిసెంబర్ 21, 2024న విద్యార్థులకు గణితం నేర్పించే క్రమంలో అయ్యప్ప మాల విద్యార్థికి మోకాలు తగిలినందుకు కక్షపూరితంగా కొంతమంది అయ్యప్ప స్వామి విద్యార్థిని కాలుతో తన్నాడని, అయ్యప్ప మాల ముసుగులో 50 మందికి పైగా పాఠశాలలో చొరబడి, ప్రధానోపాధ్యాయుడు రాములు పైన భౌతిక దాడికి పాల్పడ్డారని, విద్యార్థులు విద్యాబుద్ధులు నేర్పించాల్సిన ఉపాధ్యాయునితోనే విద్యార్థి కాళ్లు మొక్కించడం చట్టానికి, విరుద్ధంగా ఉందన్నారు. దాడి జరిగి 15 రోజులు గడుస్తున్నా దుండగుల పైన చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. దాడికి పాల్పడ్డ వారిని చట్టపరంగా కఠిన శిక్ష విధించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దూర్కే మోహన్, తెలంగాణ రైతు సంఘ ం జిల్లా అధ్యక్షుడు సంకె రవి,మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మిక సంఘం గౌరవ అధ్యక్షుడు దేవి సత్యం, రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి పాయిరాల రాములు, డివైఎఫ్ఐ జిల్లా అధ్య క్షులు సమ్మ రాజయ్య, తెలంగాణ సింగరేణి ఉద్యోగ సంఘం బెల్లంపల్లి రీజినల్ కార్యదర్శి పాల్గొన్నారు.

## చైనా మాంజాపై నిషేధం

- చైనా మాంజాను విక్రయించిన, వినియోగించిన చట్టపరమైన చర్యలు
- ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు
- రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్, ఐపిఎస్, ఐజి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో చైనా మాంజా పై నిషేధం విధించడం జరిగిందని, ఎవరైనా చైనా మాంజాను అమ్మిన, దానివల్ల ఎవరికైనా ప్రమాదం జరిగిన, వారి పైన కఠినమైన చర్యలు తీసుకుంటామని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్, ఐపిఎస్, ఐజి సోమవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సంక్రాంతి పండుగ సందర్భంగా చైనా మాంజా ఎక్కువగా విక్రయించే దుకాణాలపై అధికారులు తనిఖీ లు నిర్వహించడం జరుగుతుందన్నారు. నైలాన్, సింథటిక్ దారాలతో తయారు చేసే ఈ చైనా మాంజాలు పర్యావరణానికి విపత్తుగా మారడంతో జాతీయ హరిత ట్రిబ్యునల్ ఆదేశాల మేరకు కమీషనరేట్ లో చైనా మాంజా వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, చైనా మాంజా విక్రయాలు, వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని తెలిపారు. చైనా మాంజాను ఉపయోగించి, గాలి పటాలు ఎగురవేసే క్రమంలో ఎన్నో పక్షులు, సాధారణ ప్రజలు సైతం ప్రమాదానికి గురవుతారన్నారు. అదేక్రమంలో గాలిపటాలు ఎగురవేసే వ్యక్తులు సైతం ప్రమాదానికి గురైన సందర్భాలు అనేకం కలవని, ఈ నేపథ్యంలో చైనా మంజా నిషేదించామని తెలిపారు. చైనా మాంజాపై రాష్ట్ర ప్రభుత్వం నిషేధం విధించిందని, పర్యావరణ పరిరక్షణ చట్టం 1986 ప్రకారం అమ్మినా, కొనుగోలు చేసినా నేరమని, చైనా మాంజాను అమ్మితే ఏడేళ్ల జైలు శిక్ష, 10 వేల రూపాయల జరిమానా సైతం విధించడం జరుగుతుందన్నారు. కమిషనరేట్ పరిధిలో అన్ని ప్రాంతాల్లో చైనా మాంజా విక్రయాలు జరగకుండా తగు చర్యలు తీసుకొవడం జరుగుతుందని ప్రధానంగా ప్రజలు సైతం చైనా మాంజా వినియోగించకుండా ఎవరికి హాని కలగని సాధారణ దారంతో గాలిపటాలను ఎగురవేసుకోవాలని, అదేవిధంగా ఎవరైనా చైనా మాంజా విక్రయిస్తున్న, వినియోగిస్తున్న డయల్ 100 కు ఫోన్ చేసి, పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచించారు.

## తుది ఓటరు జాబితా ప్రచురణ

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

ఎస్ఎస్ఆర్-2025లో భాగంగా జిల్లాలోని 3 శాసనసభ నియోజకవర్గాలకు చెందిన తుది ఓటరు జాబితా విడుదల చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ సోమవారం ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా నూతన ఓటరు, మార్పులు, చేర్పులు, తొలగింపుల కొరకు ఫారం 6, 7, 8 ద్వారా అందిన దరఖాస్తులను భారత ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి పరిశీలించి, ముసాయిదా జాబితా ప్రచురణ, ఫిర్యాదులు, అభ్యంతరాలు స్వీకరించి, పరిష్కరించి భారత ఎన్నికల సంఘం అనుమతి పొంది, తుది ఓటరు జాబితా ప్రచురించడం జరిగిందని తెలిపారు. తుది జాబితా ప్రకారం 002-చెన్నూర్ (ఎస్సి) శాసనసభ నియోజకవర్గంలో 96 వేల 964 మంది పురుషులు, 99 వేల 49 మంది మహిళలు, 7 మంది ట్రాన్స్జెండర్లు, 8 మంది ఎన్ఆర్ఐ లు, 141 మంది సర్వీస్ ఓటర్లు ఉన్నారని, 003-బెల్లంపల్లి (ఎస్సి) శాసనసభ నియోజకవర్గంలో 88 వేల 109 మంది పురుషులు, 90 వేల 286 మంది మహిళలు, 13 మంది ట్రాన్స్జెండర్లు, ఇద్దరు ఎన్ఆర్ఐ, 178 మంది సర్వీస్ ఓటర్లు ఉన్నారని, 004-మంచిర్యాల శాసనసభ నియోజకవర్గంలో 1 లక్షా 39 వేల 306 మంది పురుషులు, 1 లక్షా 42 వేల 421 మంది మహిళలు, 26 మంది ట్రాన్స్ జెండర్లు, 26 మంది ఎన్ఆర్ఐ, 364 మంది సర్వీస్ ఓటర్లు ఉన్నారని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 3 శాసనసభ నియోజకవర్గాలలో 3 లక్షల 24 వేల 379 మంది పురుషులు, 3 లక్షల 31 వేల 756 మంది మహిళలు, 46 మంది ట్రాన్స్ జెండర్లు, 39 మంది ఎన్ఆర్ఐ లు, 683 మంది సర్వీస్ ఓటర్లు ఉన్నారన్నారు. తుది ఓటరు జాబితాను జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలు, తహశీల్దార్, రాజస్వ మండల అధికారుల కార్యాలయాలు, సంబంధిత ప్రభుత్వ కార్యాలయాలలో ప్రదర్శించడం జరుగుతుందని తెలిపారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
07-01-2025
7

## సిఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణి

టైమ్స్ ఆఫ్ వార్త - మునుగోడు రిపోర్టర్ గజం శ్రవణ్




మునుగోడు స్థానిక శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో సిఎంఆర్ఎఫ్ చెక్కు మంజూరు చేశారు. బండమీది పద్మ దేవేందర్ కు రూ.38000ల చెక్కు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు గజం సత్యనారాయణ, జిల్లా కార్యదర్శి నోముల మాధవరెడ్డి,గంజి కృష్ణయ్య, జల్లా మార్కండేయ, పిట్ట కృష్ణ,దేప ప్రవీణ్ రెడ్డి, గజం సత్యనారాయణ, గజం నర్సింహా, కానుగుల యాదయ్య, దేప ప్రతాపరెడ్డి, సామల రాములు, పెంబళ్ల క్రిష్ణ, నడికుడి లింగయ్య, గంజి వెంకటేశ్వర్లు, గజం మధు, బొల్లెపల్లి లక్ష్మణ్, కొత్త విజయ్ కుమార్,గోపరాజు మల్లేష్, నక్క సుందర్, దోర్నాల నర్సింగ్, జోకు స్వామి, గాజుల వెంకటయ్య, దామర్ల వాసు, తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణలో షేక్ హ్యాండ్స్ వద్దు

- ముందస్తు చర్యలు చేపట్టిన తెలంగాణ ప్రభుత్వం..
- రేవంత్ సర్కార్ హైఅలర్ట్ : మార్గదర్శకాలు

టైమ్స్ ఆఫ్ వార్త - ప్రత్యేక ప్రతినిధి ఖాజ భాయ్



చైనాలో మెటాన్యుమోవైరస్ (HMPV) శరవేగంగా విస్తోరిస్తోన్న ప్రస్తుత పరిస్థితుల్లో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. ముందస్తు చర్యలు చేపట్టింది. కేంద్ర వైద్య ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఇచ్చిన సూచనలకు అనుగుణంగా శరవేగంగా నిర్ణయాలను తీసుకుంతున్నది. ఈ మేరకు తెలంగాణ ప్రజారోగ్యం- కటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ డైరెక్టర్ డాక్టర్ బీ రవీందర్ నాయక్ ఓ ప్రకటనను సోమవారం విడుదల చేశారు. ఇప్పటివరకు రాష్ట్రంలో ఒక్క హెచ్ఎంపీవీ కేసు నమోదు కాలేదని స్పష్టం చేశారు. భవిష్యత్తులో దీని బారిన పడకుండా ఉండటానికి రాష్ట్ర ప్రజలకు పలు సూచనలు ఇచ్చారు. హెచ్ఎంపీవీ మరో రెస్పిరేటరీ వైరస్ అని, చలికాలంలో జలుబు, ఫ్లూ తరహా లక్షణాలు కనిపిస్తాయని వివరించారు. ప్రత్యేకించి- చిన్నపిల్లలు, వయోధిక వృద్ధులు దీని బారిన పడే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో ప్రజలకు కొన్ని సూచనలను చేసారు. వీటిని తప్పనిసరిగా పాటించాల్సి ఉంటుందని కోరారు. చేయాల్సినవి- చేయకూడని పనుల వివరాలను ప్రభుత్వం విడుదల చేసిన ప్రకటనలో పొందుపరిచారు.

### చేయాల్సినవి..

1.దగ్గు, తుమ్ము వచ్చినప్పుడు నోటికి లేదా ముక్కుకు హ్యాండ్ కర్చీఫ్ లేదా టిష్యూ పేపర్ లను అడ్డు పెట్టుకోవాలి.
2.సబ్బు లేదా అల్కహాల్ తో కూడిన శానిటైజర్ లతో తరచూ చేతులను శుభ్రపర్చుకోవాలి
3.గుంపుగా ఉండే ప్రదేశాలకు వెళ్లకూడదు. అలాంటి ప్రదేశాలకు వెళ్లాల్సి వస్తే జాగ్రత్తలు తీసుకోవాలి, ఫ్లూతో బాధపడుతున్న వారికి దూరంగా ఉండాలి.
4.జ్వరం, దగ్గు, జలుబుతో బాధపడుతున్నప్పుడు వారు బహిరంగ ప్రదేశాలకు వెళ్లకూడదు. గుంపులో తిరగకూడదు.
5.చాలినంత మంచినీళ్లు తీసుకోవాలి. పౌష్టికాహారాన్ని స్వీకరించాలి.
6.అనారోగ్యం బారిన పడినప్పుడు ఇతరులను కలుసుకోవడాన్ని తగ్గించుకోవాలి. ఇంట్లోనే ఉండాలి.
7.ఇంటిలో గాలి ధారాళంగా వచ్చేలా చేసుకోవాలి. కంటి నిండా నిద్రపోవాలి.

### చేయకూడనివి:-..

1.ఇతరులకు షేక్ హ్యాండ్స్ ఇవ్వకూడదు.
2.ఒకసారి వినియోగించిన టిష్యూ పేపర్లు, హ్యాండ్ కర్చీఫ్లు మళ్లీ వాడకూడదు.
3.అనారోగ్యంతో బాధపడుతున్న వారితో దూరంగా ఉండాలి.
4.తరచూ కంటిని నలుపుకోవడం, ముక్కు, నోటిని చేత్తో తుడుచుకోవడాన్ని మానుకోవాలి.
5బహిరంగ ప్రదేశాల్లో ఉమ్మివేయకూడదు.
6.డాక్టర్ లను సంప్రదించకుండా సొంతంగా ఎలాంటి మందులను వాడకూడదు.

## నూతన వధూవరులని ఆశీర్వదించిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ దుర్గాప్రసాద్



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

మండల పరిధినిలోని జగన్నాధపురం గ్రామానికి చెందిన మైనార్టీ కాంగ్రెస్ నాయకులు షేక్ బాషా - జై తునుభి కుమారుడు యూసుఫ్ –అస్మా వాలీమా డిన్నర్ కు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం , జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్ ,చింతకాని మండల కాంగ్రెస్ నాయకులు బందెల నాగార్జున, చింతకాని మండల కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు తోటకూరి ప్రగతి, గ్రామ శాఖ అధ్యక్షులు అరువూరి వెంకటేశ్వర్లు, గ్రామ యూత్ అధ్యక్షులు మెట్టెల కృష్ణ, గ్రామ మైనార్టీ అధ్యక్షులు షేక్ సైదా,సీనియర్ కాంగ్రెస్ నాయకులు తాళ్లూరి అప్పయ్య, మండేపూడి కిషన్ రావు, తన్నీరు పుల్లారావు,తాళ్లూరి రమేష్, తోటకూరి హరీష్, కొత్తపెల్లి నరసయ్య, వజ్రాల వెంకటేశ్వర్లు, గామిడి ప్రసాద్, కాశీమల లక్ష్మణ్, దాసరి ఉపేందర్ ,యరామల ప్రసాద్, షేక్ యాసిన్, తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవం గా ఫ్యూచర్ స్పార్క్ ఇంటర్ నేషనల్ స్కూల్ అన్యూవల్ డే వేడుకలు..

### అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు...

### ముఖ్య అతిధిలు గా, ఎమ్మెల్యే గోపినాథ్, పద్మశ్రీ దాసరి ప్రసాద్ రావు, డాక్టర్ నైనా జైశ్వాల్, సినీ హీరోయిన్ జారా షా

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



స్పార్క్ ఇంటర్ నేషనల్ స్కూల్ మొదటి అన్యూవల్ డే వేడుకలు, ఫ్యూచర్ స్పార్క్ ఇంటర్ నేషనల్ స్కూల్ గ్రౌండ్ లో ఘనంగా నిర్వహించారు. స్కూల్ ప్రిన్సిపాల్ నాయుడు అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాని కి విద్యాధికారి విజయ కుమారి డి ఇ ఓ మేడ్చల్, ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ... విద్యార్థుల అభివృద్ధికి చక్కగా తరగతులు నిర్వహిస్తూ, సామాజిక అంశాల పట్ల అవగాహన కల్పించుటకు,అనేక కార్యక్రమాలను చేపట్టడం మంచి పరిణామమని, విద్యార్థులు ఇష్టంగా చదువుకునే వాతావరణం కల్పించిన ప్రిన్సిపాల్ నాయుడు అధ్యాపక, బృందాన్ని అభినందించారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉత్తమ ఫలితాలను సాధించాలని ఆయన సూచించారు. విశిష్ట అతిథులుగా పాల్గొన్న గోపినాథ్ ఎమ్మెల్యే, ఇంటర్ నేషనల్ మోటివేషన్ స్పీకర్ డాక్టర్ నైనా జైశ్వాల్ ఏం. ఏ,ఎల్ ఎల్ బి, పి హెచ్ డి,సినీ హీరోయిన్ జారాషా, చైర్మన్ ఆఫ్ నానో హాస్పిటల్స్ పద్మశ్రీ డాక్టర్ దాసరి ప్రసాద్ రావు, ఎన్ వెంకటేశ్వర్ రావు ఏ సి పి, మీర్పేట్, బి రామ్ మోహన్ ప్రిన్సిపాల్ ఐడియల్ డిగ్రీ కాలేజ్ కాకినాడ, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్, హాజరై నారు. వారు మాట్లాడుతూ విద్యార్థులు ఆత్మవిశ్వాసం పెంపొందించుకుని, పని ప్రారంభించి విజయం సాధించాలన్నారు. పిల్లలకు ధైర్యం, నమ్మకం, తల్లిదండ్రులు నేర్పించాలని, వ్యక్తిగత నైపుణ్యాలు పెంచుకున్నప్పుడే అద్భుత విజయాలు సాధ్యమని, ప్రతి విద్యార్థి ఇష్టపడి చదవాలని, మంచి ఆలోచనలతో, చదువు మీద దృష్టి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని వారు సూచించారు. స్కూల్ అన్యూవల్ డే సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపారులను విశేషం గా ఆకట్టుకున్నాయి. సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్న విద్యార్థులకు స్కూల్ యాజమాన్యం అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయు రాళ్లు, విద్యార్థులు విద్యార్థుల తల్లి తండ్రులు, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు...

## రంగోలి లో ప్రైజ్‌లు సాధించిన నాగులవంచ కళాశాల విద్యార్థులు..



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

యూత్ పేస్టివల్ లో సోలో తి ఇన్స్ట్రుమెంట్లోగ్రూప్ డాన్స్ రంగోలి లో ప్రైజ్ లు సాధించిన నాగులవంచ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు . విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపాల్ ,కళాశాల అధ్యాపకులు

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్యవైశ్య డెవలప్మెంట్ వెల్ఫేర్ చైర్మన్‌ను సన్మానించిన తేలుకుంట్ల.

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్యవైశ్య డెవలప్మెంట్ వెల్ఫేర్ చైర్మన్ గా నియమితులై విజయవాడ గాంధీ మునిసిపల్ హై స్కూల్ గ్రౌండ్ నందు ప్రమాణ స్వీకారం చేసిన దూండీ రాకేష్ ని సత్కరించి అభినందనలు తెలిపిన చింతకాని మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నాకు బండి వెంకటనారాయణ ఆర్యవైశ్య సంఘ సభ్యులు దేవి శెట్టి వినోబా తేలు కుంట్ల శంకర్రావు , మాజీ మండల అధ్యక్షులు తేలుకుంట్ల శ్రీనివాసరావు.

## కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్లు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ

### పాల్గొన్న ఎంపీడీఓ ఆర్ రమాదేవి



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

తెలంగాణ రాష్ట్రంలో అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇంటిని నిర్మించి ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఆరు గ్యారెంటీల హామీల్లో భాగంగా అర్హులైన లబ్ధిదారులను గత కొన్ని రోజులుగా సర్వే నిర్వహించి గుర్తించడం జరిగినది. అట్టి చేపట్టిన సర్వే ను సోమవారం బోనకల్ మండల అభివృద్ధి అధికారిని ఆర్. రమాదేవి మండల పరిధిలోని పెద్ద బీరవల్లి ,రావినూతల గ్రామా ల్లో లబ్ధిదారుల ఇళ్ల కు వెళ్లి పరిశీలించుట జరిగినది. లబ్ధిదారులను వివరాలను క్షుణ్ణంగా అడిగి తెలుసుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో పెద్ద బీరవల్లి కార్యదర్శి రాము, రావి నూతల ఇంచార్జి కార్యదర్శి డి వినోద్, పంచాయతీ గుమస్తా పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## జేఎన్‌టీయూ యూనివర్సిటీలో 2025 క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

### ఆవిష్కరించిన ఇంచార్జి వైస్ ఛాన్సలర్ డా. బాలకిష్టా రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి




జవహర్లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ (జేఎన్‌టీయూ) 2025 క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఇంచార్జి వైస్ ఛాన్సలర్ డా. బాలకిష్టా రెడ్డి క్యాలెండర్, డైరీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రెక్టర్ డా. విజయ్ కుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ డా. వెంకటేశ్వరరావు, వివిధ విభాగాల డైరెక్టర్లు, కాలేజీ ప్రిన్సిపాళ్లు, హెచ్ఓడీలు, కాంట్రాక్ట్ అధ్యాపకులు, నాన్-టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు. ఆవిష్కరణ కార్యక్రమం కార్యక్రమం అకాడమిక్ అఫైర్స్ డైరెక్టర్ డా. ఎన్.వి. రమణ ఆధ్వర్యంలో ప్రారంభమైంది. వీసీ, రెక్టర్, రిజిస్ట్రార్‌లను వేదికపైకి ఆహ్వానించి,డా. బాలకిష్టా రెడ్డి క్యాలెండర్ ఆవిష్కరించి, కేక్ కట్ చేశారు.వైస్ ఛాన్సలర్ మాట్లాడుతూ, 2025 క్యాలెండర్, డైరీ విడుదల ఆలస్యానికి మాజీ ప్రధాని డా. మన్మోహన్ సింగ్‌కు నివాళి ప్రధాన కారణమని తెలిపారు. పదవీ బాధ్యతలు స్వీకరించి నెల రోజులు పూర్తవుతున్న సందర్భంగా, హాస్టళ్ల సందర్శన, విద్యార్థుల సమస్యల పరిష్కారంలో తీసుకున్న చర్యలపై మాట్లాడారు. పెన్షనర్ల కోసం ప్రత్యేక వెబ్‌సైట్ "అడ్మినిస్ట్రేషన్ ఎట్ ద డోర్‌స్టెప్స్ ఆఫ్ ది నీడీ" పేరుతో పెన్షనర్ల కోసం ప్రత్యేక ఆన్‌లైన్ పోర్టల్‌ను ప్రారంభించినట్లు వీసీ తెలిపారు. పెన్షనర్లు కార్యాలయాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా తమ సమస్యలను ఆన్‌లైన్‌లో నివేదించవచ్చని చెప్పారు.

### పే రివిజన్ బకాయిల విడుదల

అధ్యాపకుల 2016-2019 మధ్యకాలం నాటి పే రివిజన్‌కు సంబంధించిన బకాయిలను విడుదల చేసినట్లు వెల్లడించారు.

### విశ్వవిద్యాలయ మిషన్

"సిబ్బందికి రావలసిన న్యాయమైన ప్రాధాన్యతను ఇవ్వడం మా బాధ్యత. ప్రతి సమస్యకు పరిష్కారం చూపేందుకు మా టీమ్ కృషి చేస్తోంది," అని వీసీ తెలిపారు. ఈ కార్యక్రమం 2025 సంవత్సరానికి విశ్వవిద్యాలయం చేపట్టనున్న ప్రణాళికలను విజయవంతంగా ఆవిష్కరించింది.

## మంత్రివర్గ విస్తరణలో రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి

### కాంగ్రెస్ ఎస్సి సెల్ అధ్యక్షులు దుబ్బాక నవీన్

టైమ్స్ ఆఫ్ వార్త - మునుగోడు రిపోర్టర్ గజం శ్రవణ్



తెలంగాణ రాష్ట్రంలో త్వరలో విస్తరించబోయే మంత్రి వర్గంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు దుబ్బాక నవీన్.తెలంగాణ రాష్ట్రం,మునుగోడు నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే రాజగోపాల్ రెడ్డి మంత్రి పదవి ఇస్తే అభివృద్ధి చెందుతుందని ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయగల సత్తా గల నాయకుడు అంటే రాజగోపాల్ రెడ్డి అన్నారు.గతంలో ఎంపీ గా ఎమ్మెల్యే గాఎమ్మెల్సీ గా అనుభవం ఉన్న గొప్ప నాయకుడు మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కితెలంగాణ రాష్ట్ర ప్రజలు మంత్రివర్గంలో మంత్రి పదవి ఇవ్వాలని కోరుకుంటున్నారని దుబ్బాక నవీన్ తెలిపారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
07-01-2025


## మాల జంగం, మహేశ్వర సంఘం ముద్రించిన క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఇంచార్జి బండి రమేష్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మాల జంగం మహేశ్వర సంఘం ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ సోమవారం బాలనగర్ లోని పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షుడు నాగిరెడ్డి, ఎక్స్ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, సంఘం అధ్యక్షులు బొబ్బిలి రమేష్, జనరల్ సెక్రెటరీ గౌరీ అమర్నాథ్, జాయింట్ సెక్రెటరీ గౌడి కోటేష్ గౌడి, నిమ్మ సదానందం, బసవరాజ్, ప్రభు ప్రభు లింగం, చక్రపాణి ,యోగేశ్వర్, నయీమ్, మోసిన్ ,జహంగీర్, తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుని కుటుంబానికి అండగా కూకట్ పల్లి ఆర్టిసి డిపో ఉద్యోగులు...

**డిపో మేనేజర్ హరి చేతుల మీదుగా, కే హెచ్ రావు కుటుంబానికి లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందజేత...**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి




కూకట్పల్లి డిపో కార్మికుడు గుండె పోటుతో కే హెచ్ రావు ఆకస్మిక మరణం చెందారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన కూకట్ పల్లి డిపో మేనేజర్ హరి, అనంతరం వారి కుటుంబానికి కూకట్పల్లి డిపో ఉద్యోగులందరూ కలసి ఆర్థిక సహాయం లక్ష రూపాయలు డిపో మేనేజర్ డిహరి చేతుల మీదుగా కీర్తిశేషులు కె హనుమంతరావు కుటుంబ సభ్యులకు అందజేసారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి డిపో అసిస్టెంట్ మేనేజర్ శ్రీలత, ఎం.ఎఫ్ రాజేశ్వరి, వెల్ఫేర్ మెంబెర్స్ శ్రీనివాస్, లక్ష్మీ, ఉద్యోగులు సూపర్వైజర్లు సెక్యూరిటి సిబ్బంది మెకానిక్ లు , ఉద్యోగులు కమలాకర్ గౌడ్, సాయిలు, శేఖర్, ఐలయ్య, డి మురళీకృష్ణ, రామ్ రెడ్డి, రాజ్ కుమార్, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు..

## హెచ్ఎంపీవీ కలకలం

మొదటి పేజీ తరువాయి)..

చెప్పారు. ప్రస్తుతం బాలుడిని ఐసోలేషన్లో ఉంచినట్టు చెప్పారు. అయితే, బాలుడికి సోకిన ఈ వైరస్ విషయంలో ఇంకా స్పష్టత రావాల్సి ఉన్నది.తమిళనాడులో రెండు హెచ్ఎంపీవీ కేసులు నమోదయ్యాయి. చెన్నైలో ఇద్దరు చిన్నారులకు వైరస్ సోకినట్టు రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ విభాగం ఈ విషయాన్ని వెల్లడించింది. వారికి చికిత్స అందిస్తున్నామని వైద్యులు తెలిపారు. అయితే, దీనికి సంబంధించి ఇంకా పూర్తిగా వివరాలు తెలియాల్సి ఉన్నది. పశ్చిమ బెంగాల్లో సైతం ఒక చిన్నారికి వైరస్ సోకినట్టు వార్తలొచ్చాయి. అయితే, రాష్ట్రంలో ఇప్పటి వరకూ ఏ ఒక్క హెచ్ఎంపీవీ కేసూ నమోదు కాలేదని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పష్టత నిచ్చారు. ఇటు హెచ్ఎంపీవీ కేసులు భారత్లో నిర్ధారణ కావటంతో ఈ వైరస్ గురించి సోషల్ మీడియాలో విపరీతమైన చర్చ నడిచింది. పలువురు ఈ వైరస్ను కరోనాతో పోల్చారు. లాక్డౌన్ హ్యాష్ట్యాగ్ ఎక్స్లో ట్రెండింగ్గా మారింది.

### ఆందోళన వద్దు : కేంద్రం

హెచ్ఎంపీవీ కేసుల నమోదుపై దేశవ్యాప్తంగా ప్రజల్లో తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయి. గతంలో కరోనా సమయంలో భారత్లో ఒకట్రెండు కేసులుగా నమోదై.. అది లక్షల సంఖ్యకూ చేరటం, వేలాది మంది చనిపోవటం తెలిసిందే. ఈ నేపథ్యంలో కేంద్రం స్పందించింది. భారత్తో పాటు ప్రపంచ వ్యాప్తంగా హెచ్ఎంపీవీ ఇప్పటికే వ్యాప్తిలో ఉన్నదని కేంద్ర ఆరోగ్య శాఖ తెలిపింది. మిగతా సాధారణ శ్వాసకోశ వైరస్లలానే ఇది ఉంటుందని స్పష్టం చేసింది. ఈ విషయంలో ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని హెల్త్ సర్వీసెస్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ అతుల్ గోయెల్ భరోసా ఇచ్చారు. భయపడాల్సిన అవసరం లేదనీ, దేశంలో శ్వాసకోశ వ్యాధుల ఇన్ఫెక్షన్స్కు సంబంధించిన కేసులను ఎదుర్కొనేందుకు తాము సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఇందుకు అన్ని ఏర్పాట్లూ చేశామనీ, ఆస్పత్రుల్లో అవసరానికి మించి పడకలు, సామగ్రి, ఇతర మెడికల్ సౌకర్యాలను సమకూర్చామన్నారు.

## తెలంగాణ అభివృద్ధికి తోడ్పాటునందించండి..

మొదటి పేజీ తరువాయి)..

అభినందనీయమన్నారు. ప్రధాని మోదీ నేతృత్వంలో రైల్వేరంగం వినూత్న అభివృద్ధి సాధిస్తోందని పేర్కొన్నారు. రైల్వేశాఖ సహాయ మంత్రి సోమన్న మాట్లాడుతూ.. భారతీయ రైల్వేలో ఇది చరిత్రాత్మకమైన రోజు అన్నారు. తెలంగాణలో గడచిన పదేళ్లలో 346 కిలోమీటర్ల కొత్త లైన్లు నిర్మించినట్లు, 40 ఆర్వోబీలు పూర్తి చేసినట్లు తెలిపారు. రూ.430 కోట్లతో చర్లపల్లి టర్మినల్కు అత్యాధునిక సౌకర్యాలు కల్పించామన్నారు. దేశవ్యాప్తంగా 1400 రైల్వేస్టేషన్లను అప్గ్రేడ్ చేసినట్లు చెప్పారు. కాగా, అభివృద్ధిలో చర్లపల్లి టెర్మినల్ ట్రయల్ మాత్రమేనని, అసలు పండుగ ముందుందని కేంద్ర బొగ్గు, గనులశాఖ మంత్రి జి.కిషన్రెడ్డి అన్నారు. తెలంగాణలో ఐదు వందే భారత్ రైళ్లు నడుస్తున్నాయని, త్వరలోనే వందేభారత్ స్లీపర్ రైళ్లు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. రూ.750 కోట్లతో సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, రూ.350 కోట్లతో నాంపల్లి రైల్వేస్టేషన్ను అభివృద్ధి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇక రాష్ట్రంలో జాతీయ రహదారులకు కేంద్రం ఇప్పటివరకు రూ.లక్షా 20 వేల కోట్లు ఖర్చు చేయగా, మరో రూ.80 వేల కోట్లు ఖర్చు చేయబోతోందని చెప్పారు. వరంగల్ రైల్వే కోచ్ ఫ్యాక్టరీ పనులు చురుగ్గా సాగుతున్నాయన్నారు. కొమురవెల్లి రైల్వేస్టేషన్ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని వివరించారు. యాదాద్రి వరకు ఎంఎంటీఎసకు రాష్ట్ర ప్రభుత్వం సహకరించాలని కోరారు. ఇక రీజినల్ రింగ్ రోడ్డుకు రూ.26 వేల కోట్లు వెచ్చించేందుకు కేంద్రం సిద్ధంగా ఉందన్నారు. కాగా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంగా పనిచేస్తేనే అభివృద్ధి సా□ధ్యమవుతుందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వ సహకారం రాబోయే రోజుల్లోనూ కొనసాగాలన్నారు. మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ హైదరాబాద్ను వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరంగా గుర్తించిన ప్రధాని మోదీ.. రైల్వే ప్రాజెక్టులకు పుష్కలంగా ని□ధులు కేటాయిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్, ఒడిసా గవర్నర్ కంభంపాటి హరిబాబు, దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్కుమార్ జైన్, తెలంగాణ ఐటీ మంత్రి డి.శ్రీధర్బాబు, తదితరులు పాల్గొన్నారు.

## రాచకొండ పోలీస్ కమిషనరేట్లో

# ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

- పోలీసు ఉద్యోగం ఎన్నో సవాళ్లతో కూడుకున్నది
- స్టేషన్కు వచ్చే బాధితులతో సహానుభూతితో సిబ్బంది వ్యవహరించాలి
- నూతన సంవత్సరంలో అధికారులు, సిబ్బంది నూతనోత్సాహంతో పనిచేయాలి
- సీపీ సుధీర్ బాబు పిలుపు

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి




2025 నూతన సంవత్సరం ఆరంభం సందర్భంగా నేరేడ్ మెట్ లోని రాచకొండ కమిషనరేట్ కార్యాలయంలో కమిషనర్ సి పి సుధీర్ బాబు ఆధ్వర్యంలో రాచకొండ డిసిపిలు, అదనపు డీసీపీలు, ఏసీపీలు, ఇన్స్పెక్టర్లు, మినిస్టీరియల్ అధికారులు, సిబ్బంది పాల్గొని నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కమిషనర్ సి పి సుధీర్ బాబు మాట్లాడుతూ పోలీసు ఉద్యోగం అనేది ఎన్నో సవాళ్లతో కూడుకున్నదని, శాంతిభద్రతల పరిరక్షణ కోసం అహర్నిశలు కృషిచేసినప్పటికీ తగినంత గుర్తింపు లభించని సందర్భాలు ఎన్నో ఉంటాయని సిపి సుధీర్ బాబుఅన్నారు.అయినప్పటికీ పోలీస్ అధికారులు వారు బాధ్యతలను అంకితభావంతో నిర్వర్తించాలని సూచించారు. అధికారులు సిబ్బంది వివిధ రకాల సమస్యలతో న్యాయం కోసం స్టేషన్కు వచ్చే బాధితులతో సహానుభూతితో వ్యవహరించాలని, వారి సమస్యలను ఓపికగా వినాలని, వారితో స్నేహపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. ఉన్నతాధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది నూతన క్రిమినల్ చట్టాలను గురించిన సంపూర్ణ పరిజ్ఞానం కలిగి ఉండాలని, నూతన చట్టాల అమలులో ఎదురవుతున్న అవరోధాలను ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు తెలియజేస్తూ ఉండాలని సూచించారు. అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది సమిష్టిగా పనిచేయాలని దానితోపాటు ప్రతి ఒక్కరూ తమ వ్యక్తిగత ఉద్యోగ బాధ్యతలను, ఉన్నతాధికారులు అప్పగించిన విధులను క్రమశిక్షణతో నిర్వర్తించాలని సూచించారు. అన్ని విభాగాల ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు తమ కిందిస్థాయి అధికారులు, సిబ్బందికి మార్గ నిర్దేశనం చేస్తూ క్షేత్రస్థాయిలో పనిచేసే



సిబ్బందికి ఎదురయ్యే సమస్యలను పరిష్కరించేలా నాయకత్వం వహించాలని కమిషనర్ సూచించారు. రాచ కొండ పరిధిలోని అన్ని స్థాయిల అధికారులు మరియు సిబ్బం ది సమిష్టి కృషితోనే గరిష్ట శిక్షా రేటు సాధించగలిగామని, ప్రతి సంవత్సరం నేర నిరూపణ శాతం విషయంలో రాచకొండ కమిషనరేట్ అగ్రభాగాన నిలుస్తుండడం మంచి విషయం అని పేర్కొన్నారు. రాష్ట్రంలో త్వరలోనే స్థానిక సంస్థలకు మరియు పం చాయతీలకు ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఇప్పటి నుండే తమ పరిధిలో ఎటువంటి అవాంఛనీయ పరిస్థితులు ఎదురుకాకుండా ముందస్తు భద్రతా చర్యలు ఇతర జాగ్రత్త చర్యలు మొదలుపెట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాచకొండ పరిధిలోని డిసిపిలు, అదనపు డీసీపీలు, ఏసీపీలు, ఇన్స్పెక్టర్లు, మినిస్టీరియల్ అధికారులు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### అంబర్ పేట పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో నూతన సంవత్సర వేడుకలు

రాచకొండ కమిషనరేట్ పరిధిలోని అంబర్ పేట ఆర్మ్డ్ హెడ్



క్వార్టర్స్ లో ఈరోజు జరిగిన నూతన సంవత్సర వేడుకలలో కమిషనర్ శ్రీ సుధీర్ బాబు స్వయంగా పాల్గొని అధికారులు, సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ రాచకొండ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణలో సివిల్, ట్రాఫిక్, క్రైం వంటి ప్రధాన విభాగాలతో పాటు ఏఆర్ విభాగం కూడా ఎంతో సమర్థవంతంగా పనిచేస్తొందని పేర్కొన్నారు. ఎన్నో సమస్యాత్మక పరిస్థితుల్లో ఘర్షణల నివారణలో, పండుగల బందోబస్తు, ఎన్నికల బందోబస్తు నిర్వహణ, గణేష్ నిమజ్జనం ఊరేగింపు వంటి విధుల నిర్వహణలో ఆర్మ్డ్ రిజర్వు పోలీసుల కృషి ఎంతో ఉందని అభినందించారు. ఈ నూతన సంవత్సరంలో కూడా నిబద్ధతతో విధులు నిర్వర్తిస్తూ రాచకొండ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణలో తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని కమిషనర్ సూచించారు.

# కార్మికుల సంక్షేమమే ఐఎన్ టియుసి ధ్యేయం

**జిల్లా ప్రధాన కార్యదర్శిగా సామకూర రాజయ్య**

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

యాదాద్రి జిల్లాలోని పరిశ్రమలలో పనిచేస్తున్న కార్మికుల సమస్యల సాధన కోసం కాంగ్రెస్ పార్టీ అనుభంధసంస్థ ఐన ఐఎన్ టి యుసి కృషి చేయాలని ఐ ఎన్ టి యు సి జాతీయ అధ్యక్షులు జి సంజీవరెడ్డి కోరారు. జిల్లాలలో నియమితులైన ఐఎన్టియుసి యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శిగా తంగడపల్లి గ్రామానికి చెందిన సామకూర రాజయ్యను నియమిస్తు ఉత్తర్వులు జారీ చేశరని రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి బోయ రామచందర్ తెలిపారు. ఈయన నియమకాన్ని సహకరించిన మునుగోడు బడుగు బలహీన దళిత వర్గాల ప్రజా నాయకుడైన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ఐఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రగాని నాగన్న గౌడ్, రాష్ట్ర కార్యదర్శి సుడుగు జీవన్ రెడ్డి, లకు కృతజ్ఞతలు తెలిపారు.



# రాజకీయ నాయకుల అండతో రాత్రికి రాత్రే ముదిరాజ్ సమాధులను కూల్చివేత

- అగ్రకులస్తుల అనుచరులె స్మశాన వాటిక స్థలాలకు కబ్జాకు యత్నం
- గతంలో ఏరియా హాస్పిటల్ ఎదురుగా శవాలను పాతిపెట్టే స్థలాలలో ప్లాట్ చేసి అమ్ముకున్న మందాడి కుటుంబం?
- 25 సంవత్సరాల అనంతరం మళ్లీ సమాధులను కూల్చి కబ్జాలకు యత్నం
- సమాధులను తొలగించిన వారిపై పోలీసులు.. రెవెన్యూ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ముదిరాజ్ సంఘం విజ్ఞప్తి.
- భువనగిరి రాచకొండ డిసిపి, ఏసీబీ టౌన్ సిఐ లకు ఫిర్యాదు

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి





కలికాలమో ఏమో.. ప్రతి మనిషి మరణిస్తే వారి సమాధి కోసం కావలసినది మూడు గజాల పొడుగు రెండు గజాల వెడల్పు స్థలం మాత్రమే కావలసి ఉంటుంది. కానీ కొందరు రాజకీయ ఆకాంక్ష, ధనార్జన కోసం ఎండోమెంట్, వక్ఫ్, గుళ్ళు, గోపురాలకు చెందిన స్థలాలు కబ్జాలు చేస్తున్న తరుణాన మృతి చెందిన వారి సమాధులను కూడా తొలగించి కబ్జాలకు యత్నించడం బ్రహ్మంగారి కాలజ్ఞానంలో వివరించిన విధంగా కొందరు అసాంఘిక శక్తులు ముదిరాజ్ కులస్తుల దశాబ్ద కాలం నాటి సమాధులనే రాత్రికి రాత్రి తొలగించడం చూసి పట్టణ ప్రజలు ఆశ్చర్య చాకితులౌతున్నారు. మృతి చెందిన వారి సమాధులలో మృతుల ఆత్మలు తల్లడిల్లుతున్నాయి. అసాంఘిక శక్తులు నేటి కలియుగంలో సమాధులనే భూస్థాపితం చేయటం పట్ల సమాధుల పరిరక్షణ కోసం ఉద్యమాలు చేసే వారు ఎక్కడ అని ప్రశ్నిస్తున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని తతానగర్ 29వ వార్డు సర్వేనెంబర్ 1064 లో కలిగి ఉంటుంది. మరి మందాడి పద్మా రెడ్డి, రాజిరెడ్డి, సుదర్శన్ రెడ్డిలకు చెందిన భూములు ఎక్కడున్నాయో, ఎవరు సర్వే చేశారు ఎవరికీ తెలియని విషయం. ఈ వార్డులో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సంజీవయ్య హాయంలో పేదలకు గృహ నిర్మాణాల కోసం పట్టాలు పంపిణీ చేయడం పట్టణంలో ప్రథమంగా. జరిగింది. ఈ వార్డులో వందలాదిమంది మంది ముదిరాజ్, గంగపుత్ర కులస్థులతో పాటు యాదవులు నివసిస్తుంటారు. ఏరియా హాస్పిటల్కు ప్రక్కన ఉన్న హైదరాబాద్ హనుమకొండ జాతీయ రహదారికి అవతలి వైపు నుండి తాతా నగర్ రోడ్డు మధ్యలో కలిగిన భూముల్లో పురాతన కాలం నుండి వందల సంఖ్యలో ముదిరాజ్ కూలస్థులతో పాటు గంగపుత్రుల సమాధులు ఉన్నాయి.నాటినుండి ఈ భూములను కాష్టాలగడ్డగా గుర్తింపు పొందింది.. గతంలో ఏరియా ఆసుపత్రిలో మృతి చెందిన వారి శవాలు, ప్రమాదాలలో వృత్తి చెందిన వారి శవాలను సర్వే నెంబర్ 1064 లో కలిగి ఉన్న పడవ భూముల్లో మున్సిపల్ సిబ్బంది పూడ్చివేసేవారు, నాటినుండి ఈ స్థలాలను స్మశాన వాటిక గా గుర్తించేవారు. అప్పట్లో సున్నం జగన్నాథం అను కాంగ్రెస్ నాయకుడు ఈ స్థలాలన్నీ స్మశాన స్థలాలను కొనటం అమ్మకం నిషేధమని గతంలో కరపత్రాలు ఇంటింటికి పంచి ఉద్యమాన్ని చేపట్టాడు. పై భాగంలో వారికి చెందిన సున్నం బట్టి కూడా కలిగి ఉన్నది. రాను రాను ఒకవైపు ముదిరాజులు మరోవైపు గంగపుత్రులు స్మశాన వాటికలో పూర్వం నుండి మృతి చెందిన వారి సమాధులు వందల సంఖ్యలో ఉన్నాయి, అంతేగాక ఈ స్మశానవాటికలో వాసం వారికి చెందిన సమాధులు కూడా ఉన్నాయి. ఈ క్రమంలో రాజకీయ నాయకుల అడ్డదండలతో ఆదివారం రాత్రి ముదిరాజ్ కులస్తుల 50 నుండి 60 సమాధులను జెసిపి సహాయంతో కూల్చడంతో కలకలం సృష్టించింది. పురాతన సమాధులను కూల్చడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నిస్తున్నారు. సమాధులను కూల్చిన వారిని గుర్తించి వారు ఎంతటి వారైనా వారిపై పోలీస్ అధికారులు, రెవిన్యూ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ముదిరాజ్ సంఘం నాయకులు సోమవారం కలెక్టర్, ఏసీపీలకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా భువనగిరి మున్సిపల్ మాజీ చైర్మన్ పెంట నర్సింహా, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు శాగంటి నర్సింహా, నాయకులు గుర్రాల మల్లేష్, గంగపుత్ర సంఘం నాయకులు నర్ల నర్సింగ్ రావులు మాట్లాడుతూ తాతానగర్, జిల్లా ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి ప్రక్కన కలిగి ఉన్న స్మశాన వాటికలలో మా తాత ముత్తాతల కాలం నుండి సమాధుల ఉన్నాయని తెలిపారు. ఇట్టి స్మశాన వాటికలో అంతక్రియలు నిర్వహించు కాష్టాల గడ్డగా, శవాలను ఖననం చేసే బొందలగడ్డగా పిలిచేవారమని వారు వివరించారు. పూర్వకాలం నాటి నుండి ఈ స్థలం స్మశాన వాటిక స్థలంగా ఉందన్నారు. గతంలో మందాడి పద్మారెడ్డి, మందడి సుదర్శన్ రెడ్డి, మందడి రాజిరెడ్డి గత 20 సంవత్సరాల క్రితం రోడ్డుకి ఎడమ భాగంలో అతి పురాతనమైన సమాధులను కూల్చి ఆక్రమించుకొని ప్లాట్ చేసి విక్రయించుకున్నారని ముదిరాజ్ సంఘం నాయకులు ఆరోపిస్తున్నారు.ప్రస్తుతం భూముల ధరలకు రెక్కలు రావడంతో మందాడి వారికి చెందిన ఆ ముగ్గురు మరణించినప్పటికీ వారికి సంబంధించిన వ్యక్తులు అర్ధరాత్రి కూల్చేయడం వంటి సంఘటనపై మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్, పోలీస్ అధికారులు, రెవెన్యూ అధికారులతో విచారణ జరిపి మళ్లీ ఎవరు మృతిచెందిన వారి సమాధులను కోల్చకుండా కఠినంగా వ్యవహరించాలని ముదిరాజ్ సంఘం నాయకులు డిమాండ్ చేస్తున్నారు. సమాధులను కూల్చివేసేందుకు అక్రమార్కులు తెచ్చిన జెసిబి నెంబర్. టీ ఏస్15ఈఈ 1496 ను సీజ్ చేయాలని గుర్రాల శ్రీనివాస్, గుర్రాల దశరథ, ఏలూరు బిక్షపతి, జిన్న కృష్ణ, గుర్రాల కిష్టమ్మ, గుర్రాల శ్రీనివాస్, గుర్రాల శివ నాగేందర్, గుర్రాల నాగరాజు, లక్ష్మయ్య, శ్రీశైలం, వెంకటేష్ డిమాండ్ చేస్తున్నారు. సమాధులను కూల్చివేసిన అక్రమార్కులను పట్టుకొని కఠిన చర్యలు తీసుకోకపోతే ఉద్యమం చేపడతామని హెచ్చరిస్తున్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066

## రాష్ట్రంలో ఎనుముల రాజ్యాంగం!

(మొదటి పేజీ తరువాయి)..



రైతు భరోసా విషయంలో చేసిన మోసాన్ని కప్పిపుచ్చే ప్రయత్నంలో భాగంగానే తనపై అక్రమంగా ఏసీబీ కేసులు పెట్టించారని ధ్వజమెత్తారు. ఎన్ని కుట్రలు చేసినా, అక్రమ కేసులు పెట్టినా భయపడబోనని పేర్కొన్నారు. హామీలు అమలును పట్టించుకోని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటానని స్పష్టంచేశారు. కాగా, ఏసీబీ విచారణకు కేటీఆర్ హాజరవుతున్న నేపథ్యంలో తెలంగాణ భవన్‌కు ఆ పార్టీ నేతలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చారు. విచారణ అనంతరం తిరిగి తెలంగాణ భవన్ చేరుకున్న కేటీఆర్‌ను హరీశ్‌రావు, పార్టీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు కలిశారు.

## ఎంఐఎంతో కలిసి ముందుకు సాగుతాం

(మొదటి పేజీ తరువాయి)..



చార్మినార్ వరకు స్కై వాక్‌ను ఏర్పాటు చేసి పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలన్నారు. హైదరాబాద్ అభివృద్ధికి ప్రభుత్వంతో కలిసి ముందుకు సాగుతామన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు ఎం.అనిల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు అక్బరుద్దీన్, మహ్మద్ ముబీన్, జుల్ఫికర్ అలీ, ఎమ్మెల్సీలు ఆమెర్ ఆలీఖాన్, మీర్జా రహ్మత్ బేగ్, ఎం.ఎస్ ప్రభాకర్, నగర మేయర్ గద్వాల విజయలక్ష్మీ, ఎమ్మెల్సీలు నాయకులు పాల్గొన్నారు.

## టెలికం అడ్వైజరీ కమిటీ సభ్యునిగా ఎన్నికైన ఉమ్మినేని కృష్ణకు సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త – బోనకల్



ఖమ్మం జిల్లా టెలికాం అడ్వైజరీ కమిటీ సభ్యులుగా నియమితులైన మండల పరిధిలోని గోవిందాపురం ఎల్ గ్రామానికి చెందిన ఉమ్మినేని కృష్ణను రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య,మండల ప్రముఖులు తోటకూరి శ్రీనివాసరావు, మండిపూడి పిచ్చయ్య తదితరులు ఘనంగా సన్మానించారు.

# భాగ్యలక్ష్మి ఈ బైక్స్ షోరూం ప్రారంభోత్సవం



### భవిష్యత్తు అంతా ఎలక్ట్రికల్ బైక్ లదే హవా: బీపీ నాయక్

టైమ్స్ ఆఫ్ వార్త – బోనకల్



మండల కేంద్రంలో జగ్గయ్యపేట రోడ్డు వృద్ధాశ్రమం సమీపంలో భాగ్యలక్ష్మి ఈ – బైక్స్ మోటార్స్ షోరూం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కాంగ్రెస్ యువ నాయకులు బీపీ నాయక్. ముందుగా షోరూం యజమాని తోటపల్లి రమేష్ బాబు కుటుంబ సభ్యులు పూజా, ప్రార్థన కార్యక్రమంతో మొదలుపెట్టి కుటుంబ సభ్యులచే షోరూం ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మై డ్రీమ్ బైక్స్ సంస్థ వ్యవస్థాపకులు మురళి, గ్రామ పంచాయతీ కార్యదర్శి కోల రాజేశ్వరి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీపీ నాయక్, మురళీ లు మాట్లాడుతూ బోనకల్ మండల ప్రజల సౌకర్యం కోసం ఎలక్ట్రికల్ బైక్స్ అందుబాటులోకి రావడం శుభ పరిణామం అని తెలియజేశారు. రోజువారీ ఉపయోగం కోసం బైక్‌ను కొనుగోలు చేయాలని, పెట్రోల్ ఖర్చు లేకుండా ఉండాలనుకునే వారికి మంచి ఎలక్ట్రిక్ బైక్ ఉంది. ఈ బైక్ ఒక్కసారి ఛార్జింగ్ చేస్తే 175 కిలోమీటర్ల రేంజ్ వరకు వెళుతుంది, భవిష్యత్తు అంతా చార్జింగ్ తో నడిచే విద్యుత్ వాహనాలదే అని అభిప్రాయపడ్డారు. ఈ షోరూం విజయవంతం అవ్వాలని యజమానులకు శుభాకాంక్షలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అంతోటి వెంకటేశ్వర్లు, పాస్టర్ రాజారత్నం,అవేటి చక్రి, భూక్య శ్రీను, బానోతు రాజు నాయక్, రేఖ, తాతారావు, గ్రామ పెద్దలు మహిళలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 31లోగా లబ్ధిదారుల ఎంపిక



వరంగల్: రాష్ట్రం లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక ఈ నెలాఖరులోగా పూర్తి చేసి అందిస్తామని గృ హ నిర్మాణ రెవెన్యూ, సమాచార శాఖ మం త్రి, వరంగల్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పొం గులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. వరంగల్ ఉమ్మడి జిల్లా ఇందిరమ్మ ఇతర పథకాలు, అభివృద్ధి పనులపై సోమవారం హన్మకొండ కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమీక్ష ని ర్వహించారు. ఈ సమావేశానికి మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, ఫైనాన్స్ కమిషన్ రాష్ట్ర ఛైర్మన్ సిరిసిల్ల రాజయ్య, వరంగల్ ఎంపి డాక్టర్ కడియం కావ్య, నగర మేయర్.గుండు సుధారాణి, ఎంఎల్‌సి బసవరాజు సారయ్య, శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాశ్ రెడ్డి, గండ్ర సత్యనారాయణ, దొంతి మాధవరెడ్డి, కె ఆర్ నాగరాజ్, హౌసింగ్ మేనేజింగ్ డైరెక్టర్ గౌతమ్, హన్మకొండ, వరంగల్ జిల్లా కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, కుడా ఛైర్మన్ ఇనగల వెంకటరామిరెడ్డి జిడబ్ల్యూఎంసి కమిషనర్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి ఇందిరమ్మ ఇళ్ల సర్వే పురోగతి, భద్రకాళి చెరువు పూడికతీత అభివృద్ధి తదితర అంశాలపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కూలంకషంగా సమర్థ నిర్వహణకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. ఇందిరమ్మ రాజ్యం ఏర్పడిన తర్వాత వరంగల్ పట్టణం, వరంగల్ ప్రాముఖ్యతను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తించారని అన్నారు. హైదరాబాద్ తో సమానంగా పాత వరంగల్ పట్టణాన్ని అభివృద్ధి చేయాలన్న ముఖ్యమంత్రి ఆలోచనని, దానికి అనుగుణంగా మొదటి సంవత్సరం పూర్తి కాకముందే సిఎం రెండు పర్యాయాలు వరంగల్ పట్టణానికి వచ్చారని అన్నారు. మొదటిసారి పర్యటన సందర్భంగా చేయాల్సిన అభివృద్ధిపై స్థానిక ప్రజా ప్రతినిధులతో చర్చించి అభిప్రాయాలను తీసుకొని విమానాశ్రయం, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఇన్నర్, అవుటర్ రింగ్ రోడ్, కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ అన్నివిధాలుగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఉమ్మడి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రిగా తనకు బాధ్యతలు అప్పగించారన్నారు. రెండో సారి పర్యటనలో అనేక అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారని, 6 వేలకు పైగా వరదలాగా నిధులు మంజూరు చేశారని అన్నారు. 2041 మాస్టర్ ప్లాన్ మంజూరు చేశారని అన్నారు భద్రకాళి చెరువు పూడికతీత, వివిధ అభివృద్ధి, మౌలిక వసతులు కల్పనకు టెండర్లు పిలిచామని అన్నారు. హైదరాబాదు మాదిరిగానే వరంగల్‌లో కూడా కొన్ని ఎలక్ట్రికల్ బస్సులు లాంఛనంగా ప్రారంభించుకున్నామని, సంక్రాంతిలోపు రెండో విడతలో మరికొన్ని ఎలక్ట్రికల్ బస్సులు ఇవ్వబోతున్నట్లు తెలిపారు. గృహ నిర్మాణ శాఖకు సంబంధించి 2004 నుండి 2014 వరకు 25 లక్షల ఇల్లు కట్టించిన ఘనత ఇందిరమ్మ ప్రభుత్వానిదని అన్నారు. గత ప్రభుత్వం పదేళ్లలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ఇస్తామని కలలు కలలుగానే ఉంచిందన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో ఈ సంవత్సరం రాష్ట్ర వ్యాప్తంగా 4.5 లక్షల ఇళ్ళు, ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున మంజూరు చేస్తూ, 4 సంవత్సరాల లో 80 లక్షల ఇళ్ల నిర్మించే లక్ష్యంగా ఆర్థికంగా ఇబ్బందులు ఉన్న పేదోడి కల నెరవేర్చాలని దృఢ సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకెళ్తున్నదని అన్నారు. దరఖాస్తు చేసుకున్న ఏ ఒక్క పేదవాడు కూడా అభద్రతకు లోను కావద్దని, రాజకీయాలకతీతంగా నీరుపేదలకు అందిస్తామన్నారు. గత ప్రభుత్వం మొండిగోడలతో వదిలేసిన 1.5 లక్షల ఇళ్ల పూర్తి చేస్తామన్నారు. ప్రజా పాలనలో రాష్ట్ర వ్యాప్తంగా 80 లక్షల మంది ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకోగా , ఇంటింటికి సర్వే నిర్వహించి ఇప్పటికే 65 లక్షల మంది వివరాలు యాప్ ద్వారా సేకరించామని తెలిపారు.

## కార్మికులకు భోజనం ఏర్పాటు చేసిన భాగం నాగేశ్వరరావు

టైమ్స్ ఆఫ్ వార్త -బోనకల్



రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సహకారంతో మండల పరిధిలోని గోవిందాపురం(ఏ) గ్రామంలో ఏడు కోట్ల రూపాయల వ్యయంతో సిసి రోడ్లు, బీటీ రోడ్డు నిర్మాణం జరుగుతుంది.పనుల్లో నిర్విరామంగా పనిచేస్తున్న కార్మికులకు సోమవారం అదే గ్రామానికీ చెందిన మండల కాంగ్రెస్ నాయకులు భాగం నాగేశ్వరరావు వారికీ తన ఇంటి వద్ద భోజనములను ఏర్పాటు చేసి వారితో కలిసి సహపంక్తి భోజనం చేయటం జరిగింది.కష్టపడుతున్న కార్మికులను ప్రోత్సహించి పనులు ఉత్సాహవంతంగా వేగవంతంగా పూర్తి చేయడానికి వారికీ భాగం నాగేశ్వరరావు ఆధ్వర్యంలో భోజనాలు ఏర్పాటు చేశారని వారు పేర్కొన్నారు.గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భాగం పాపారావు పాల్గొన్నారు.

## ప్రేమజంట ప్రాణం తీసిన బ్లాక్ మెయిల్

### కారులోనే పెట్రోల్ పోసుకుని ఆత్మహత్య

### బాలిక సమీప బంధువే కారణమని వాట్సాప్ మెసేజ్



టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :

సమీప బంధువు బ్లాక్‌మెయిల్ చేస్తున్నాడని భయపడి ఓ ప్రేమజంట కారులోనే పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. ఈ ఘటన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఘట్కేసర్ పోలీసుస్టేషన్ పరిధిలో సోమవారం సాయంత్రం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. యాదాద్రి- భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం జమీలపేట్‌కు చెందిన పర్వతం శ్రీరాం(25) పోచారం మున్సిపాలిటీ నారపల్లిలో సైకిల్ దుకాణం నిర్వహిస్తున్నాడు. తన దుకాణం పక్కన ఉండే ఓ బాలికతో పరిచయం కాగా, ఐదేండ్ల నుంచి వారు ప్రేమించుకుంటున్నారు. వీరి ప్రేమ వ్యవహారం బాలిక సమీప బంధువు మక్తాకు చెందిన చింటుకు తెలిసింది. అడిగినన్ని డబ్బులు ఇవ్వకుంటే విషయం ఇంట్లో చెబుతానని బాలికను 15 రోజుల నుంచి అతను బ్లాక్‌మెయిల్ చేస్తున్నాడు. అదే విషయాన్ని ఆమె శ్రీరాంకు చెప్పడంతో అతనికి రూ.లక్షా 35 వేలు ఇచ్చారు. మరిన్ని డబ్బులు కావాలని చింటు అడగ్గా వారి వద్ద డబ్బులు లేకపోవడంతో ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. దాంతో శ్రీరాం సోమవారం ఉదయం 10 గంటలకు బోడుప్పల్‌కు చెందిన స్నేహితుడు నవీన్ వద్ద ఎర్టిగా కారును అడిగి తీసుకొని బాలికతో కలిసి వెళ్లాడు. సాయంత్రం ఘనాపూర్ వద్ద ఓఆర్అర్ సర్వీస్ రోడ్డు సమీపంలో కారులోనే పెట్రోల్ పోసుకొని ఇద్దరూ ఆత్మహత్య చేసుకున్నారు. దీంతో కారులో పెద్ద ఎత్తున మంటలు చెలరేగి పేలుడు సంభవించింది. మంటలకు తాళలేక శ్రీరాం కారు నుంచి బయటకు పరుగుతీసి సర్వీస్ రోడ్డు ఫుట్‌పాత్‌పై కుప్పకూలి అక్కడికక్కడే మృతిచెందాడు. డోర్‌లాక్ కావడంతో బాలిక బయటకు రాలేక సజీవ దహనమైంది. కారులో మంటలు చెలరేగడాన్ని చూసిన వాహనాదారులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని ఫైరింజన్ సహాయంతో మంటలను అదుపు లోకి తీసు కొచ్చారు. అంతకుముందు..చింటు బ్లాక్‌మెయిల్ కారణంగానే తాము ఆత్మహత్య చేసుకుంటున్నట్టు శ్రీరాం సూసైడ్ నోట్ రాసి బాలిక తల్లిదండ్రులకు, అతని అన్న కొడుక్కు వాట్సప్‌లో మెసేజ్ పంపించాడు. ఘటనా స్థలానికి మల్కాజ్‌గిరి ఏసీపీ చక్రపాణి వచ్చి పరిశీలించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను గాంధీ ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# 9మంది జవాన్లు బలి..

- ఛత్తీస్‌గఢ్‌లో ఐఇడి పేల్చిన మావోయిస్టులు
- బీజాపూర్ జిల్లా కుట్రుఖేద్రె రహదారిలో దారుణం
- మరో ఆరుగురికి తీవ్ర గాయాలు బీజాపూర్
- ఆసుపత్రిలో కొనసాగుతున్న చికిత్స



ఛత్తీస్‌గఢ్‌లో ని బీజాపూర్ జిల్లా, కుట్రూ ఖేద్రే రహదారిలో మావోయిస్టులు సోమవారం ఘాతుకానికి తెగబడ్డారు. జవాన్లు ప్రయాణిస్తున్న వాహనాన్ని ఐ ఇడి బాంబుతో పేల్చివేయడంతో డ్రైవర్ సహా 9 మంది జవాన్లు మృతి చెందినట్లు తెలుస్తోంది. వాహనంలో మొత్తం 15 మంది జవాన్లు ఉం డగా వారిలో 9 మంది మృతి చెందగా మిగిలిన ఆరుగురికి తీవ్ర గాయాలైనట్టు సమాచారం. భద్రతా బలగాలు సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను బీజాపూర్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం ఆ ప్రాంతం లో బలగాలు సెర్చ్ ఆపరేషన్ కొనసాగిస్తున్నా యి. ఒక కార్యక్రమం నిర్వహించిన అనంతరం భద్రత సిబ్బంది తిరిగి వస్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. డిఆర్‌జి రాష్ట్ర పోలీస్ శాఖ లో ఒక విభాగం. 'దంతెవాడ, నారాయణ్‌పూర్, బీజాపూర్‌లో ఒక సంయుక్త కార్యక్రమం అనంతరం భద్రత సిబ్బంది బేస్ క్యాంప్‌కు తిరిగి వ స్తుండగా సోమవారం మధ్యాహ్నం సుమారు 2. 15 గంటలకు బీజాపూర్ జిల్లా కుట్రు పో లీ స్ స్టేషన్ పరిధిలోని అంబెలి గ్రామం సమీపం లో ఐఇడిని మావోయిస్టులు పేల్చివేశారు' అని బస్తర్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ (ఐజిపి) తెలియజేశారు. దీనిపై త్వరలోనే ఒక సమగ్ర ప్రకటన విడుదల చేస్తామని ఐజిపి తెలిపారు. గత రెండు సంవత్సరాల్లో భద్రత సిబ్బందిపై నక్సలైట్లు పాల్పడిన అతిపెద్ద దాడి ఇది అని ఆయన చెప్పారు. 2023 ఏప్రిల్ 26న పొరుగున ఉన్న దంతెవాడ జిల్లాలో భద్రత సిబ్బంది ప్రయాణిస్తున్న వాహన శ్రేణిలో ఒక వాహనాన్ని నక్సల్స్ పేల్చివేసిన ఘటనలో పది మంది పోలీస్ సిబ్బంది, ఒక పౌర డ్రైవర్ మృతి చెందారు. తాజా ఘటనలో భద్రత సిబ్బంది మృతి పట్ల ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయి సంతాపం వ్యక్తం చేశారు. ఈ ఘటనను 'అత్యంత బాధాకరమైనది'గా ఆయన పేర్కొన్నారు. బస్తర్‌లో భద్రత బలగాలతో ఎన్‌కౌంటర్‌లో ఐదుగురు నక్సలైట్లు హతమైన మరునాడు ఈ దుర్ఘటన చోటు చేసుకున్నది.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066